సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 7 ఫిబ్రవరి 2024 పేజీలు 12



కాబోయే ఆఫీసర్లకు శాల్యూట్..!!

## అద్వానీకి అత్యున్నత పౌర పురస్కారం




# కేంద్రబడ్జెట్ 2024-25

## GENERAL ENGLISH ★ INTER MODEL PAPERS




జనరల్ నాలెడ్జ్




ఆంధ్రుల చరిత్ర




బ్యాంక్ ఉద్యోగాలు

APPSC గ్రూప్-2 ప్రిలిమ్స్

# కాబోయే ఆఫీసర్లకు శాల్యూట్..!!

కొన్ని విషయాలను మనం కొన్నిసార్లు అన్యమనస్కంగానే ఒప్పుకోవలసి ఉంటుంది. జీవితంలో చల్లగాలులే కాదు, వడగాలులు, ఈదురుగాలులూ ఉంటాయి. అయినా ప్రతిరోజూ వీటిని ఎదుర్కోవలసిందే. ఎందుకంటే రేపటిరోజు ఏమవుతుందో మనకు పెద్ద పజిల్ కదా! కానీ రేపు రాకమానదు, మనం దానిని ఎదుర్కొనక తప్పదు. జీవితం అంటేనే ఒక్కో హర్డిల్‌ని దాటుకొని ముందుకు వెళ్ళడం.

ఒక సంఘటన పట్ల ఒక్కొక్కరి చూపు మరియు అభిప్రాయం ఒక్కోలా ఉంటాయి. అందరూ మనం చెప్పేది వినాలని లేదు. కారణం ఒక్కొక్కరి నేపథ్య పరిస్థితులు ఒక్కోలా ఉంటాయి. ఇప్పుడు చూడండి! గ్రూప్-2ని వాయిదా వేయమని చాలామంది, కాదు జరగాలని మరికొంత మంది ఇలా అభిప్రాయాలున్నాయి.

**వాయిదా వేయాలి!**

80% సర్వేలు చేసుకొని మరీ అభ్యర్థులు పరీక్ష వాయిదా వేస్తే మంచిది అనే అభిప్రాయానికి వస్తున్నారు. వీరు చెప్పేది – ఐదు సంవత్సరాల పాటు నోటిఫికేషన్ ఇవ్వకుండా, ఎలక్షన్ రాబోతున్న చివరలో ఇలా హడావుడిగా నోటిఫికేషన్ ఇచ్చి, అంతే హడావుడిగా ప్రిలిమ్స్ పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారు. పైపెచ్చు ప్రిలిమ్స్‌లో వరల్డ్ జాగ్రఫీ ఉంది. ఇంకా 30 మార్కులకు సొసైటీ ఉన్నది. అలానే ఇండియన్ హిస్టరీ మొత్తం ఉన్నది. ఇలాంటివన్నీ చదవాలంటే సమయం కావాలి కదా! అసలే డి.ఎస్సీ కూడా వస్తుందో రాదో తెలియదు. రాకరాక వచ్చిన అవకాశం ఇది. కొంత సమయం, అంటే ఒక నెల పాటు సమయం ఇస్తే ప్రిపరేషన్ పరిపూర్ణంగా ఉంటుంది కదా! రాకరాక వచ్చిన అవకాశం ఇది. ఎన్నాళ్ళుగానో ఎదురుచూసాం. కళ్ళముందు 1000 గ్రూపు-2 పోస్టులున్నాయి. ఎలా వదులుకోవాలి? ఎలా ప్రిపేర్ కావాలి! అని ఉద్యోగార్థులు తలలు పట్టుకుంటున్నారు.

నిజానికి ఎ.పి.పి.ఎస్.సి. ఛైర్మన్ రెండు లేదా మూడు సార్లు "నోటిఫికేషన్ విత్‌ఇన్ షార్ట్‌లీ" అంటూ సామాజిక మాధ్యమాల సాక్షిగా చెప్పారు. కానీ వారన్న సమయానికి నోటిఫికేషన్ రాలేదు. 'టెక్నికల్ ప్రాబ్లమ్స్' ఉన్నాయని, అందుకనే ప్రకటన ఆలస్యం అయిందనేది ఎపిపిఎస్‌సి సారాంశం.

**వాయిదా వద్దు :**

2023 ఏప్రిల్ 27న గ్రూప్-2 ప్రిలిమినరీ నూతన సిలబస్ ఇచ్చారు. ఇప్పటికి తొమ్మిది నెలలు కావస్తుంది. కనుక మేము ప్రిపరేషన్ పూర్తి చేసాం. రివిజన్ చేస్తున్నాం. కనుక ప్రిలిమ్స్ పెట్టాలి అన్నది మరికొందరి అభిప్రాయం. ఇలా అనేవారిలో విపరీతమయిన భయం–బాధ ఉన్నాయి. ఎందుకంటే పనులు అన్నీ వదిలేసి, ప్రయివేటు జాబు వదిలేసి గత ఐదు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నాం, అదేదో ప్రిలిమ్స్ పెడితే రాస్తాం. పొడిగించుకుంటూ వెళితే దీనికి అంతుండదు. మళ్ళీ ఎన్నికలు, తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయో తెలియదు. ఎలాగయినా ప్రిలిమ్స్ దాటించుకుంటే మెయిన్స్ ఎటూ ఎన్నికల తరువాత జరుగుతుంది. ఇంచుమించు మూడు నెలల సమయం ఉంటుంది. కనుక కష్టమో, నష్టమో ప్రిలిమ్స్ జరిగితేనే మంచిదనేది మరో అభిప్రాయం. ఎందుకంటే ఐదేళ్ళ నుండి కళ్ళు కాయలు కాచేటట్లు ఎదురుచూసి పోరాడి మరీ తెచ్చుకున్న ఉద్యోగ ప్రకటన. వాయిదాల పర్వంలో పడితే ఇక అంతే..... అంటూ భయాం దోళనలో అభ్యర్థులున్నారు.

**సర్వీస్ కమిషన్ ఏమంటోంది!**

ఈ ఆర్టికల్ రాసే సమయం వరకు ప్రిలిమినరీ వాయిదా గురించి క్లారిటీ లేదు. పరీక్ష నిర్వహణ వైపే సర్వీస్ కమిషన్ సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలుస్తుంది. గత ఏప్రిల్‌లోనే ప్రిలిమినరీ సిలబస్ ఇచ్చాం. అనుకున్న ఫిబ్రవరి 25కే ప్రిలిమ్స్ జరుగుతుంది' అన్న ఒక నోట్ సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తుంది. అది ఎంతవరకు నిజమో తెలియదు.

కానీ పరీక్ష సెంటర్ల కేటాయింపు హడావుడి మొదలయి చాలానే రోజులయింది. సర్వీస్ కమిషన్ తీరుచూస్తే గతంలో గ్రూప్-1ని జెట్ స్పీడ్‌లో 11 నెలల్లో మొత్తం ప్రక్రియని పూర్తి చేసింది. ఇదెలాగుందంటే రైలు లేటుగా వస్తుంది, వస్తే మాత్రం ఆగదు అన్నట్లుగా ఉంది. ఆ సమయానికి మనం స్టేషన్‌లో ఉండి రైలెక్కాల్సిందే.

**అసలు ప్రిలిమ్స్ జరుగుతుందా?**

ప్రిలిమ్స్ వాయిదా వేయాలనే వారు అనేది, సిలబస్ ప్రిపరేషన్ పూర్తి కాలేదు కనుక ప్లీజ్! వాయిదా వేయండి. ఇది కాకపోతే ఎలక్షన్ కోడ్ వస్తే ఆటోమేటిక్‌గా అదే వాయిదా పడుతుంది. ఈ నెల 15వ తేదీన ఎన్నికల షెడ్యూల్ (తేదీల ప్రకటన) వస్తుంది. వచ్చిన కొన్ని రోజులకి కోడ్ అమలులోకి వస్తుంది. కనుక పరీక్ష జరగక పోవచ్చు అనే ఆశ కూడా ఉద్యోగార్థుల్లో ఉంది. కొన్ని అంచనాల ప్రకారం కోడ్ 50 రోజుల ముందు వస్తుంది. (ఇటీవల తెలంగాణా ఎన్నికల్లో ఇలానే 50 రోజుల ముందు కోడ్ అమలయింది). ఆ కోడ్ ఫిబ్రవరి 25 లేదా 26కి రావచ్చు. ఎందుకంటే ఏప్రిల్‌లో ఎన్నికలు జరుగుతాయి కనుక అనే ఆలోచనలో ఉద్యోగార్థులు ఉన్నారు. నేనంటాను.. ఈ నరాలు తెగే ఉత్కంఠ ఎందుకు? పరీక్ష జరుగుతుంతా లేదా? అనేది మన చేతుల్లో లేదు. మన చేతుల్లో ఉన్నది ప్రిపరేషన్ మాత్రమే. టెన్షన్ కాదు. ఏమో! చివరి ఘడియల్లో కూడా ప్రిలిమ్స్ వాయిదా పడవచ్చు, పడకపోవచ్చు. కానీ మన పని మనదే. సడన్‌గా పరీక్ష పెట్టేస్తే నష్టపోతాం కదా! కనుక ప్రిపరేషన్ తప్పదు.

> APPSC గ్రూప్-2 ప్రిలిమ్స్ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 25 న నిర్వహించాలి. ఐతే ఈ పరీక్ష వాయిదా వేయమని కొంతమంది, కాదు జరగాలని మరికొంత మంది అభ్యర్థులు అభిప్రాయ పడుతున్నారు. ఇరువురూ తమ తమ వాదనలను బలంగానే వినిపిస్తున్నారు. పరీక్ష జరుగుతుందా.. లేదా..? అనేది మన చేతుల్లో లేదు. మన చేతుల్లో ఉన్నది ప్రిపరేషన్ మాత్రమే. టెన్షన్ కాదు... ఎలాగయినా, ఏమయినా, ప్రిలిమ్స్ క్లియర్ కావలసిందే. పరీక్ష జరిగినా, వాయిదా పడినా ప్రిపరేషన్ మాత్రం కొనసాగించి తీరవలసిందే...



**ప్రిలిమ్స్ దాటించండి! :**

ఎలాగయినా, ఏమయినా, ప్రిలిమ్స్ క్లియర్ కావలసిందే. పరీక్ష జరిగినా, వాయిదా పడినా ప్రిలిమ్స్ కొట్టి తీరవలసిందే. 100 మార్కుల సాధనా టార్గెట్ పెట్టి ప్రిపేరవ్వండి. ప్రిలిమ్స్ రాసి విజేతలు కావాల్సిందే. చరిత్రలో జోథ్‌భాయి భవనం (అక్బర్‌భార్య) చూడాలంటే ఫతేపూర్ సిక్రి గేటు దాటవలసిందే. బులంద్ దర్వాజాని టచ్ చేయవలసిందే. లేకపోతే జోధ్‌భాయి భవనం చూసే అదృష్టం మనకుండదు. అలానే ప్రిలిమ్స్ దాటించండి. మెయిన్స్ ఎలా రాదోచూద్దాం! మీకెలావుందో నాకు తెలియదు గానీ నాకయితే నిద్ర పట్టడం లేదు. గత నాలుగేళ్ళ నుండి యూట్యూబ్ ద్వారా మీతో ట్రావెల్ అవుతున్న నాకు మీరు నమ్మరు, నేనే ప్రిలిమ్స్ రాయబోతున్నానన్న ఫీలింగ్ ఉన్నది. నాకే ఇలాగుంటే, మీకెలా ఉండాలి? కొండలను పిండి చేయవద్దూ! 1000 గ్రూప్-2 ఉద్యోగాలండీ! ఒక్కటి అంటే ఒక్కటి సాధించలేకపోతే ఎలాగ? మాలాంటి మాస్టర్లు, తోటి యూట్యూబర్లు ఎందరో, మరెందరో మీ కొరకు రాత్రి పగలు పాఠాలు చెపుతుంటే.... మేమింత మందిమి మీ కొరకు శ్రమిస్తుంటే, మీరూ ఏదో ఒకటి చేయాలిగా (డూ సమ్‌థింగ్). ఇంతమంది ఆశీస్సులుంటే మీకు భయం ఎందుకు? టెన్షన్ ఎందుకు? ఉద్యోగం రాకపోతే? అన్న నెగిటివ్ థాట్ మీకెందుకు? ముందు పరీక్ష బాగా రాయాలి. పరీక్ష రాసి, మనం తృప్తి పడాలి. గీతలో మన కృష్ణ భగవానుడు ఏం చెప్పారు? "నీవు చేయవలసింది చేయి, ఫలితం నాకు విడిచిపెట్టండి" – మనం ఇదే చేయాలి.

**ఆందోళన కట్టిపెట్టండి :**

నిజమే. పరీక్ష తేదీ దగ్గరవుతున్నకొద్దీ టెన్షన్ పెరుగుతుంది. పెరగాలి కూడా. అది పెరుగుతుంది. దానిని మనం మన మనోశక్తితో తొక్కిపడేయాలి. రాజకీయ నాయకులు చూడండి. తెల్లారిలేస్తే వంద సమస్యలు, వంద విమర్శలు, వంద టెన్షన్‌లు. కానీ వాటిని వారు ఎంత ధీటుగా ఎదుర్కొంటూ ముందుకు వెళ్తున్నదీ మీరు గమనించడం లేదా? ప్రధానికి ఎన్ని సమస్యలుంటాయి? దేశం మొత్తాన్ని మోయాలి. మరి అతనికి ఉన్నదీ మనలానే రెండు కళ్ళు, రెండు చెవులు. కానీ ఎదుర్కొని నిలబడుతున్నారా లేదా? దీనితో పోలిస్తే మన టెన్షన్ ఏపాటిది? మీకిక్కడ అర్థం కావడం లేదు. మీరు పరీక్షల ప్రిపరేషన్ చేస్తున్నారు. పవిత్రమయిన పని చేస్తున్నారు. ఇలా చేసే అదృష్టం మీకు వచ్చింది. మీరిపుడు ప్రిపరేషన్ పండుగలో ఉన్నారు. మీరు ఎంత అదృష్టవంతులో తెలుసా? రేపు కాబోయే ఆఫీసర్లు మీరే! సమాజాన్ని నడిపే సంస్కర్తలు మీరే.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

| వాయిదా వేయాలి..! | వాయిదా వద్దు ..! |
|---|---|
| హడావుడిగా నోటిఫికేషన్ ఇచ్చారు. మేము పూర్తిస్థాయిలో ఇంకా సిద్ధం కాలేదు. | ఎ.పి.పి.ఎస్.సి. ఛైర్మన్ "నోటిఫికేషన్"గురించి చాలా ముందుగానే చెప్పారు. |
| సిలబస్ చాలా ఎక్కువగా ఉంది. చదవాలంటే సమయం సరిపోదు. | సిలబస్ ఇచ్చి తొమ్మిది నెలలు కావస్తుంది. మేము ప్రిపరేషన్ పూర్తి చేసాం. |
| ఒక నెల పాటు సమయం ఇస్తే ప్రిపరేషన్ పరిపూర్ణంగా ఉంటుంది. | ప్రిలిమ్స్ దాటించుకుంటే మెయిన్స్‌కు ప్రిపరేషన్ చేయవచ్చు. |
| రాకరాక వచ్చిన అవకాశం ఇది. ఎన్నాళ్ళుగానో ఎదురుచూసాం. కళ్ళముందు దాదాపు 1000 గ్రూపు-2 పోస్టులున్నాయి. | పనులు అన్నీ వదిలేసి, ప్రయివేటు జాబు వదిలేసి గత ఐదు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నాం, పొడిగించుకుంటూ వెళితే దీనికి అంతుండదు. |

### ఫిబ్రవరి 25వ తేదీనే గ్రూప్-2 ప్రిలిమ్స్

ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్ష తేదీలో ఎలాంటి మార్పులేదని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగానే.. ఫిబ్రవరి 25వ తేదీనే గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ పరీక్షను ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఆఫ్‌లైన్‌లో నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షకు 4.83 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 897 గ్రూప్-2 పోస్టులను (331 ఎగ్జిక్యూటివ్, 566 నాన్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తుంది.

### ఇకిగాయ్

జపాన్‌లో ఈ మధ్యనే ఇకిగాయ్ అనే ఒక భావన వచ్చింది. ఈ ఇకిగాయ్ అంటే 'కష్టపడి పనిచేయడం కాదు, చేసే పనిలో పూర్తిగా నిమగ్నం అయి ఉండడం'. జపనీయులు వారు చేసే ప్రతిపనినీ, ఆ పని పెద్దదా, చిన్నదా అని కాదు, ప్రతి పనిలోనూ అత్యంత తీవ్రత, తీక్షణతతో చేస్తారు. జపాన్‌లో ఉద్యోగాల నుండి రిటైర్ అయినవారు సైతం ఖాళీగా కూర్చోరు. జపాన్‌లోని నగానో కొండల్లోని వరి పొలాల్లో శ్రద్ధగా పనిచేస్తూ కనిపిస్తారు. కనుకనే జపాన్ ప్రజల జీవిత కాలం 80 నుండి 100 సంవత్సరాల వరకు ఉంది.



# ఆంధ్రుల చరిత్ర
# శాతవాహనులు
# ప్రాక్టీస్ ప్రశ్నలు

(గత వారం తరువాయి.... )

51. శాతవాహనుల చేత నిర్మితమైన అజంతాలోని 9, 10 గుహలు సుమారుగా ఏ కాలం నాటివి?
ఎ) క్రీస్తుశకం రెండో శతాబ్దం
బి) క్రీస్తు పూర్వం రెండో శతాబ్దం
సి) క్రీస్తుపూర్వం ఒకటో శతాబ్దం
డి) క్రీస్తుశకం ఒకటో శతాబ్దం

52. శాతవాహనుల వాస్తు శిల్ప నిర్మాణాలలో ఇది లేదు?
ఎ) గుడి మల్లం శివలింగం బి) అజంతా శిల్పాలు
సి) పీతల్‌కోరా శిల్పాలు డి) గుంటుపల్లి ఆరామాలు

53. భారతీయ రుతుపవనాల తీరు తెన్నులను తెలిపి రోమ్‌కి భారత్‌కి మధ్య సముద్ర వ్యాపారాన్ని రెట్టింపు చేసినది?
ఎ) పెరిప్లస్ బి) టూలమి
సి) హిప్పోలస్ డి) స్ట్రాబో

54. శాతవాహనుల కాలంలో అక్ష పటలిక శాఖ ప్రధానోద్దేశం?
ఎ) రాజుకి రహస్యాలు చేరవేయడం
బి) రికార్డులు భద్రపరచడం
సి) క్రీడలు నిర్వహించడం
డి) గ్రామ పాలన పర్యవేక్షణ

55. కనిష్కుడి కాలంలో ప్రారంభమైన గాంధారకళ, ఏ ప్రాంతం మీదుగా అమరావతికి చేరి అది అమరావతి కళ అయింది?
ఎ) ఎల్లోరా బి) ఉజ్జయిని
సి) అజంతా డి) సిత్తన్‌వాసల్

56. శాతవాహనుల కాలంలో 'కారుకర' అనగా?
ఎ) ఇదొక బిరుదు బి) ఇదొక పన్ను
సి) ఇదొక నాణెం డి) ఇదొక సైన్యం

57. క్రింది వానిలో భిన్నమైన దానిని గుర్తించండి
ఎ) తార బి) ఏణ్ సి) కర డి) కార్షాపణ

58. ఈ క్రింది వానిలో సరైనది కాదు?
ఎ) స్ట్రాబో ఒక రోమ్ చరిత్రకారుడు
బి) ప్లిని నేచురల్ హిస్టరి రాసెను
సి) టాలమి ఎగైడ్‌టు జాగ్రఫి రాసెను
డి) రోమన్ నాణేలు కొండాపూర్‌లో లభించాయి

59. టాలమి పేర్కొన్న ప్రాచీన ఆంధ్రా రేవు పట్టణాలలో 'ఎ ఫిటేరియన్' దేనిని సూచిస్తుంది?
ఎ) ఘంటసాల బి) అవనిగడ్డ
సి) కోరంగి డి) నర్సాపురం

60. శాతవాహనులు ఉపయోగించిన ఆభరణాలు ఇక్కడ లభించలేదు?
ఎ) అమరావతి బి) నాగార్జున కొండ
సి) రామిరెడ్డి పల్లె డి) కోటిలింగాల

61. శాతవాహనుల కాలంనాటి 'సమయుధర్మం' అనగా?
ఎ) అదో పుస్తకం బి) అదో సామాజిక ధర్మం
సి) అదో సైనిక నియమం డి) అదో రాజు తీర్పు

62. నాగార్జున కొండ వద్ద పారావతా విహారాన్ని నాగర్జునా చార్యుడికి నిర్మించి ఇచ్చినది?
ఎ) మూడో పులోమావి బి) రెండో పులోమావి
సి) వాశిష్టీపుత్ర పులోమావి డి) యజ్ఞశ్రీ శాతకర్ణి

63. శాతవాహనుల కాలంనాటి సామాజిక, ఆర్థిక, మత పరిస్థితుల నేపథ్యంలో ఈ క్రింది వానిలో సరైనది కాని దానిని గుర్తించండి?
ఎ) శాతవాహన రాజులు హిందుమతాన్ని అనుసరించినా, వారి రాణులలో కొందరు మాత్రం బౌద్ధాన్ని పోషించారు.
బి) చతుర్వర్ణ వ్యవస్థ అమలులో ఉంది
సి) స్త్రీలు తక్కువగా చూడబడినారు
డి) నాడు నౌకా వాణిజ్యం అభివృద్ధి దశలో ఉంది

64. శాతవాహన సామాజిక వ్యవస్థకు చెందిన సరైనది?
ఎ) వితంతు వివాహాలు లేవు బి) బహుభార్యత్వం లేదు
సి) సతీసహగమనం లేదు డి) వేశ్యావ్యవస్థ లేదు






65. శ్రీలంక బౌద్ధ రాజు దుప్పి గామణి వద్దకు బౌద్ధ బిక్షువుల బృందాన్ని పంపినది?
ఎ) రెండో శాతకర్ణి బి) మొదటి శాతకర్ణి
సి) గౌతమిపుత్ర శాతకర్ణి డి) మొదటి కృష్ణుడు

66. తన రాజ్యంలో నివసించే బౌద్ధ బిక్షువుల సంక్షేమం కోసం ధర్మ మహామాత్రులను నియమించినది?
ఎ) మొదటి కృష్ణుడు
బి) శ్రీముఖుడు సి) రెండో శాతకర్ణి
డి) యజ్ఞ శ్రీశాతకర్ణి

67. ఎక్కువ కాలం అంటే సుమారు 56 సంవత్సరాలు శాతవాహన రాజ్యాన్ని పాలించినది?
ఎ) గౌతమిపుత్ర శాతకర్ణి బి) యజ్ఞ శ్రీ శాతకర్ణి
సి) మొదటి శాతకర్ణి డి) రెండో శాతకర్ణి

68. దేశీభాషను ప్రస్థావించిన శాతవాహనుల గ్రంథం?
ఎ) లీలావతి పరిణయం బి) బృహత్కథ
సి) గాధాసప్తశతి డి) కామసూత్రాలు వాత్సాయన

69. తన రాజ్యంలో నివసించే బౌద్ధ బిక్షువుల సంక్షేమం కోసం ధర్మ మహామాత్రులను నియమించినది?
ఎ) మొదటి కృష్ణుడు
బి) శ్రీముఖుడు సి) రెండో శాతకర్ణి
డి) యజ్ఞ శ్రీశాతకర్ణి

70. పటిష్ఠమైన నౌకాదళాన్ని ఏర్పాటు చేసిన శాతవాహన రాజు?
ఎ) గౌతమిపుత్ర శాతకర్ణి బి) యజ్ఞశ్రీ శాతకర్ణి
సి) మూడోపులోమావి డి) మొదటి శాతకర్ణి

**జవాబులు :**

51) బి 52) డి 53) సి 54) బి 55) సి 56) బి 57) సి 58) 1 59) సి 60) డి 61) బి 62) డి 63) సి 64) ఎ 65) బి 66)ఎ 67) డి 68) సి 69) ఎ 70) బి

KGH ACADEMY HYDERABAD

# APPSC, TSPSC Group Exams Special
# భారతీయ సమాజం

1. ఈ క్రింది వాటిలో ఏది కుటుంబ వర్గీకరణకు మూలాధారం కాదు?
ఎ. వారసత్వం బి. నిర్మితి
సి. నివాసము డి. మతము

2. రిలీజియన్ & సొసైటీ అమాంగ్ ద కూర్గ్ ్స ఆఫ్ సౌత్ ఇండియా అనే గ్రంథ రచయిత?
ఎ. జి.ఎస్. ఘుర్యే బి. యోగేంద్ర సింగ్
సి. యస్.పి. దూబే డి. ఎమ్.ఎన్. శ్రీనివాస్

3. ఒకే కులంలోనే జరిగే వివాహాన్ని ఏ విధంగా పిలుస్తారు?
ఎ. అంతర్వివాహము బి. బహిర్వివాహము
సి. అధిమాన్యతా వివాహము
డి. సంప్రదాయ వివాహము

4. దేవరన్యాయ వివాహం అనగా
ఎ. మేనబిడ్డల మధ్య జరిగే వివాహం
బి. సోదరి కూతురితో జరిగే వివాహం
సి. సోదరుని కూతురితో జరిగే వివాహం
డి. చనిపోయిన తనభర్త యొక్క సోదరునితో జరిగే వివాహం

5. వయోవృద్ధులను గురించి మరియు వారి యొక్క సమస్యలను గురించి అధ్యయనం చేయడాన్ని ఏ విధంగా వ్యవహరిస్తారు?
ఎ. ఫిజియాలజి బి. జెరంటాలజి
సి. సోషియో బయాలజి
డి. సోషియో జెనిటిక్స్

6. బహుభర్తృత్వము అనేది ఏ రకమైన వివాహము?
ఎ. ఒక స్త్రీ చాలామంది పురుషులను వివాహమాడడం
బి. ఒక స్త్రీ ఒక వ్యక్తినే భర్తగా కలిగియుండడం
సి. ఒక స్త్రీ ఒక వ్యక్తిని మరియు అతని సోదరున్ని వివాహమాడడం
డి. ఒక స్త్రీ ఒక పురుషునితో తాత్కాలికంగా జీవనాన్ని గడపడం.

7. కొత్తగా వివాహం అయిన దంపతులు వివాహానంతరం భార్యయొక్క కుటుంబంతో నివసించవలె ననే పద్ధతిని ఏ విధంగా పిలుస్తారు?
ఎ. నూత్న స్థానిక నివాస పద్ధతి
బి. మాతృ స్థానిక నివాస పద్ధతి
సి. పితృ స్థానిక నివాస పద్ధతి
డి. మాతుల స్థానిక నివాస పద్ధతి

8. భారతదేశంలో కులాంతర వివాహాలు జరుపుకోవడానికి సమ్మతినిచ్చే శాసన సంబంధమైన నిబంధనలు మొట్టమొదట ఏ చట్టం ద్వారా కల్పించబడినాయి?
ఎ. హిందూ వివాహ చట్టం, 1956
బి. విశేష వివాహ చట్టం, 1872
సి. హిందూ కోడ్ బిల్, 1956
డి. పైవన్నియును

9. ఈ క్రింది వానిలో కులవ్యవస్థ యొక్క ప్రధానలక్షణం కానిది ఏది?
ఎ. అంతర్వివాహము
బి. క్రమానుగత శ్రేణి
సి. సాంఘిక గతిశీలత
డి. కుల పంచాయితీ

10. గోత్రం అనగా
ఎ. ఏక వంశానుక్రమ బంధు సమూహం
బి. ద్విపార్శ్వ వంశానుక్రమ బంధు సమూహం
సి. బహు పార్శ్వ వంశానుక్రమ బంధు సమూహం
డి. పై వాటిలో ఏదియునూ కాదు.

11. భారతదేశంలోని నాలుగు సాంస్కృతిక మండలాలలో గల బంధుత్వ వ్యవస్థాపనలను గురించి తులనాత్మక విశ్లేషణ జరిపిన సమాజ శాస్త్రవేత్త?
ఎ. డేవిడ్ జి. మాండెల్‌బాయ్
బి. ఐ.పి. దేసాయి
సి. జి.ఎస్. ఘుర్యే డి. ఐరావతి కార్వే

12. ప్రతిలోమ వివాహం అనగా వీరి మధ్య జరిగే వివాహం
ఎ. ఉన్నత కులానికి చెందిన ఒక పురుషుడు మరియు నిమ్న కులానికి చెందిన ఒక స్త్రీ
బి. ఉన్నత కులానికి చెందిన స్త్రీ మరియు పురుషుడు
సి. ఉన్నత కులానికి చెందిన ఒక స్త్రీ మరియు నిమ్న కులానికి చెందిన ఒక పురుషుడు
డి. విభిన్న ప్రాంతాలకు చెందిన ప్రజలు

13. కింది ఎవరి ఒక అధ్యయనంలో రాంపుర అనే గ్రామము పేరు ఉన్నది?
ఎ. ఎస్.సి. దూబే
బి. మిల్టన్ సింగర్ సి. ఎమ్.ఎస్.ఎ. రావ్
డి. ఎమ్.ఎన్. శ్రీనివాస్

14. భారతదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విఘటితం కావడానికి గల ప్రధాన కారణం ఏది?
ఎ. పారిశ్రామికీకరణ మరియు నగరీకరణ
బి. సాంఘిక శాసనాలు
సి. స్త్రీ విద్య డి. స్త్రీ స్వాతంత్ర్యము

15. జజ్‌మని వ్యవస్థ అనేది ఒక
ఎ. రాజకీయ వ్యవస్థ బి. ఆర్థిక వ్యవస్థ
సి. సామాజిక సాంస్కృతిక వ్యవస్థ
డి. పైవన్నీయు

16. ఈ క్రింది వాటిలో భారత రాజ్యాంగపు ఈ ప్రకరణ ప్రకారం అస్పృశ్యతను నిషేధించడం జరిగింది?
ఎ. ప్రకరణ 14 బి. ప్రకరణ 15
సి. ప్రకరణ 16 డి. ప్రకరణ 17

17. ప్రబల కులం అనే పదాన్ని దేనిని గురించి వివరించడానికి ఉపయోగించడం జరిగింది?
ఎ. గ్రామీణ భారతదేశంలో సామాజిక స్తరీకరణ
బి. భారతదేశంలో నగర సమస్యలు
సి. గిరిజన జీవన విధానం
డి. గ్రామీణ మరియు నగర జీవన విధానము

18. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే క్రమాన్ని ఉపయోగించి సామాజిక స్తరీకరణాన్ని వర్ణించడాన్ని ఏ విధంగా అంటారు?
ఎ. కులవ్యవస్థ బి. సరవర్గ వ్యవస్థ
సి. వర్ణ వ్యవస్థ డి. మత వ్యవస్థ

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)డి | 2)డి | 3)ఎ | 4) డి | 5) బి | 6)ఎ |
| 7)బి | 8)బి | 9)సి | 10)ఎ | 11)సి | 12)సి |
| 13)ఎ | 14)ఎ | 15)డి | 16)డి | 17)ఎ | 18)సి |

Pradeep Kumar

# GENERAL ENGLISH for All Competitive Exams



# VOCABULARY

## Science - Studies

| Study of …. | Science |
|---|---|
| Study of development of character | characterology |
| Study of properties of substances | chemistry |
| Beautifying the hands; art of manicure | chirocosmetics |
| Study of handwriting or penmanship | chirography |
| Study of the hands | chirology |
| The study of Medical science of feet | chiropody |
| Science of the geographic description of anything | chorology |
| The study of wealth; political economy | chrematistics |
| Study of biological rhythms | chronobiology |
| Study of precious metals | chrysology |
| The art of chasing metal | ciselure |
| Study of climate | climatology |
| Study of aging or individual decline after maturity | clinology |
| Study of manuscripts | codicology |
| Study of beetles and weevils | coleopterology |
| Study of comets | cometology |
| Study of shells | conchology |
| Study of pornography | coprology |
| Study of cosmetics | cosmetology |
| Study of the universe | cosmology |
| Study of the skull | craniology |
| Study of crime; criminals | criminology |
| Study of life under cold conditions | cryobiology |
| Study of codes | cryptology |
| Study of the inheritance of acquired characteristics | ctetology |
| Scientific study of dogs | cynology |
| Study of living cells | cytology |
| Study of rings | dactyliology |
| The study of fingerprints | dactylography |
| Study of sign language | dactylology |
| The collection and study of picture postcards | deltiology |
| Study of human behaviour | demology |
| Study of demons | demonology |
| Study of tree rings | dendrochronology |
| Study of trees | dendrology |
| The theory or study of moral obligation | deontology |
| The study of skin patterns and fingerprints | dermatoglyphics |
| Study of skin | dermatology |
| Study of ligaments | desmology |
| Study of devils | diabology |
| Art of making diagrams or drawings | diagraphics |
| Study of dialects | dialectology |
| Study of light refraction | dioptrics |
| science of deciphering ancient writings and texts | diplomatics |
| study of diplomats | diplomatology |
| The art of assaying | docimology |
| The study of doses | dosiology |
| Art of producing and staging dramatic works | dramaturgy |
| The study of racial degeneration | dysgenics |
| Study of purposeless organs | dysteleology |
| Study of church affairs | ecclesiology |
| Study of excretion | eccrinology |
| Study of environment | ecology |
| Study of material wealth economics Study of soils | edaphology |
| Study of ancient Egypt | Egyptology |
| Study of human settlement | Ekistics |
| Study of relations between electricity and chemicals | electrochemistry |
| Study of electricity | electrology |
| Study of static electricity | electrostatics |
| Study of embryos | embryology |
| Study of vomiting | emetology |
| The study of menstruation | emmenology |
| Study of local diseases | endemiology |
| Study of glands | endocrinology |
| Study of enigmas | enigmatology |
| Study of insects | entomology |
| Study of parasites that live inside larger organisms | entozoology |
| Study of enzymes | enzymology |
| Branch of medicine dealing with adolescence | ephebiatrics |
| Diseases; epidemics | epidemiology |
| Epilepsy | epileptology |
| Grounds of knowledge | epistemology |
| Deserts | eremology |
| Effects of work on humans | ergology |
| People at work | ergonomics |
| Freeing oneself from constraints | escapology |
| Death; final matters | eschatology |
| Origins of races or ethnic groups | ethnogeny |
| Cultures | ethnology |
| Comparative musical systems | ethnomusicology |
| Natural or biological character | ethology |

# CLOZE TEST

**In the following passage, some words have Abeen deleted. Read the passage carefully and select the most appropriate opiton to fill in each blank.**

I. Management like any other art can be learnt and developed. Management means managing all our ______ (1) money; material,machines and most importantly, manpower . Since we can maximise ______ (2) only through people they have to be treated well. ______ (3) is the key to man-management. People can be forced to work but they have to be motivated to work well. People can be motivated as much through ______ (4) for doing their best as through timely and brief reprimands for poor performance. In order to maximise production, a manager will have to be 'tough and nice', not 'nice and tough' because everyone needs not only to be praised but also ______ (5)

1. Select the most appropriate option to fill in blank number 1.
   (1) Characters
   (2) Resources (3) Activities
   (4) Features
2. Select the most appropriate option to fill in blank number 2.
   (1) complexity
   (2) richness (3) productivity
   (4) affection
3. Select the most appropriate option to fill in blank number 3.
   (1) Mindfulness
   (2) Observation (3) Motivation
   (4) Preservation
4. Select the most appropriate option to fill in blank number 4.
   (1) pampering (2) penalty
   (3) power (4) praise
5. Select the most appropriate option to fill in blank number 5.
   (1) emphasised
   (2) disappointed (3) reprimanded
   (4) commanded

**II.In the following passage, some words have been deleted. Read the passage carefully and select the most appropriate option to fill in each blank.**

One of the _______(1) that Elizabeth had to attend was ballet, and she loathed it. She would stuff ________(2) into her pink tut, and stare at her __________3) in the mirror and try to tell herself that she was not made for dance. But the truth was ______(4) for her to see. She was having two left feet. She _________(5) never be a ballet dancer.

1. Select the most appropriate option to fill in blank number 1.
   1) Seminars 2) lectures
   3) classes 4) Meetings
2. Select the most appropriate option to fill in blank number 1.
   1) Oneself
   2) himself 3) herself
   4) ourselves
3. Select the most appropriate option to fill in blank number 1.
   1) Photograph
   2) Sketch 3) Painting
   4) Image
4. Select the most appropriate option to fill in blank number 1.
   1) Their 2)There
   3) Therein 4) Here
5. Select the most appropriate option to fill in blank number 1.
   1) Ever 2) Would
   3) can't 4) Won't

Answers

I. 1) 2 2)3 3)3 4)4 5)3

II. 1) 3 2)3 3)4 4)2 5)2

**KVR Sir,** Director,
**KVR English Academy**
Dilsukh Nagar, **Hyderabad**
**Cell 9391057113**



# TS Intermediate Model Question Papers

## POLITICAL SCIENCE (CIVICS) Second YEAR

Time : 3 Hrs Max. Marks : 100

**SECTION - A**

I. Answer ANY THREE of the following questions in not exceeding 40 lines each. (3x10=30)

1. Explain the salient features of Indian constitution.
2. Explain the fundamental rights of incorporated in the Indian constitution.
3. Describe the powers and functions of President of India.
4. Describe the composition powers and functions of election commission of India.
5. Explain the various factors which led to the agitation for a separate telangana state.

**SECTION - B**

II. Answer ANY EIGHT of the following questions in not exceeding 20 lines each. (8x5=40)

6. Explain any four causes for the indian national movement.
7. Write about election of vice president and his functions.
8. Explain powers and functions of the chief minister.
9. Examine the recommendations of the Sarkaria Commision.
10. Describe the main provisions of the 73rd constitution amendment act 1992.
11. Describe the legislative relations between union and state.
12. Describe various anti corruption laws in India.
13. Explain the provisions of Gentlemen's Agreement.
14. Explain the provisions of AP re-organisation Act 2014
15. What is E-Governance? Explain its merits.
16. Explain the provisions of the right to information Act.
17. Explain any two features of Indian foreign policy.

**SECTION - C**

III. Answer ANY FIFTEEN of the following questions in not exceeding 5 lines each.

18. Constituent Asembly.
19. Methods of Extremists.
20. Any four fundamental duties.
21. Constitutional emergency.
22. Electroral college
23. State Executive
24. NITI AAYOG
25. Discretionary powers of the Governer.
26. Inter-state Council.
27. Grama Sabha
28. L.M. Singhvi Committee
29. When is national voters day observed.
30. Shiva Sena
31. Forms of corruption.
32. Million march
33. Sakala Janula Samme
34. Lokayukta
35. List out the state holders in Governance
36. Who are the member in Brics
37. List out main organs of UNO

## POLITICAL SCIENCE (CIVICS) FIRST YEAR

Time : 3 Hrs Max. Marks : 100

**SECTION - A**

I. Answer ANY THREE of the following questions in not exceeding 40 lines each. (3x10=30)

1. Define political science and explain the scope.
2. Define State and explain the essential elements of the State
3. Explain the main principles of Gandhism.
4. Define democracy and explain its features.
5. Explain the structure of Bi-camaralism and powers and function of Legislature.

**SECTION - B**

II. Answer ANY EIGHT of the following questions in not exceeding 20 lines each. (8x5=40)

6. Explain the relationship between political science and economics.
7. Explain any four kinds of sovereignty.
8. Describe any four types of law.
9. Discuss individualism
10. Explain Civil and political rights.
11. Briefly write about human rights.
12. What are methods to aquire naturalized citizenship.
13. Explain any four merits of democracy.
14. What are the features of secular state.
15. What are the merits and demerits of a written constitution.
16. Discuss judicial review
17. Distinquish between Unitary and federal form of Government.

**SECTION - C**

III. Answer ANY FIFTEEN of the following questions in not exceeding 5 lines each. (15x2=30)

18. Behaviouralism
19. What is meant by Sociology.
20. What is Society.
21. Monistic Theory of Sovereignty.
22. Write any two merits of Nationalism.
23. Define Nation.
24. Economic Equality.
25. Social Justice.
26. Non-violence
27. Moral Duties
28. Natural Right.
29. What is Dual Citizenship.
30. What is recall.
31. What is Theocratic State
32. What is written constitution.
33. What is meant by theory of separation of powers.
34. Senate
35. What is Bi-camaralism
36. Aristatle's classification of Government.
37. Collective responsibility.



ఆర్.సుఖదేవ్, సీనియర్ ఫ్యాకల్టీ, హనుమకొండ.

## ECONOMICS - I Year

Time : 3 Hrs Max. Marks : 100

**SECTION - A** (3x10=30)

Note : i) Answer ANY THREE of the following quesitons in 40 lines each.
ii) Each question carries TEN marks.

1. Describe the law of diminishing marginal utility, its limitations and importance.
2. Critically examine the law of variable proportions.
3. Explain the meaning of perfect competition. Illustrate the mechanism of price determination under perfect competition.
4. What are the various methods of calculating national income ? Expalin them.
5. Explain the keynesian theory of employment.

**SECTION - B** (8x5=40)

Note : i) Answer any EIGHT of the following questions in 20 lines each.
ii) Each question carries FIVE marks.

6. What is Utility? What are its types?
7. Distinguish between micro economics and macro economics?
8. Illustrate the reasons for negative sloping demand curve?
9. Point out the importance of price elasticity of demand?
10. What is supply? Explain the determinants of Supply.
11. What are the characteristics of Monopolistic Competition.
12. What are the determining factors of real wages?
13. What are the factors that determine National Income?
14. What are the sources of public revenue?
15. Explain the primary and secondary functions of money?
16. What is statistics? Explain its relationship with economics?
17. What is median? What are its Merits and drawbacks?

**SECTION - C** (15x2=30)

NOTE : i) Answer ANY FIFTEEN of the following questions in 5 lines each.
ii) Each question carries TWO marks.

18. Macro Economics
19. Wealth concept 20. Ordinal Utility.
21. Budget line/ price line
22. Demand Function
23. Types of price elasticity of demand
24. Complementary goods.
25. Production function
26. Product differentiation
27. Contract rent. 28. Net interest.
29. Expand C.S.O. What is the responsibility.
30. Say's Law of markets.
31. Wage cut policy.
32. Barter system
33. Clearance House
34. Nets Banking and merits
35. Pie - diagram 36. G.M. of 4 and 16
37. Compute median for the following data
15,9,12,3,7,5,10,6 and 17

## ECONOMCIS - II Year

Time : 3 Hrs Max. Marks : 100

**SECTION - A** (3x10=30M)

Note : i) Answer ANY THREE of the following questions in 40 lines each.
ii) Each question carries TEN Marks.

1. Analyze critically the characteristics of developing economics with special reference to India.
2. Briefly examine the sectoral contribution to the national income.
3. Describe the causes for low productivity in agriculture.
4. Describe the role of small scale industries in Indian economy
5. Briefly explain the development and welfare programmes of the government of Telangana.

**SECTION - B** (8x5=40)

Note : i) Answer ANY EIGHT of the following Questions in 20 lines each.
ii) Each question carries five marks

6. Explain the National Health Policy (NHP), 2017.
7. Examine the different types of unemployment.
8. Examine the causes for poverty in India
9. Write a note on NITI Aayog.
10. What are the causes of rural indebtedness.
11. Explain the functions of NABARD
12. What are the major features of Industrial policy Resolution, 1991
13. What are major objective of LIC
14. Explain the objectives of WTO
15. Why should we protect the environment?
16. Write brief note on education profile of the state.
17. Discuss the importance of Kaleshwaram project.

**SECTION - C** (15x2=30)

Note : i) Answer ANY FIFTEEN of the following questions in 5 lines each.
ii) Each question carries TWO marks.

18. Economic growth
19. Janani Suraksha Yojana
20. Population explosion.
21. Literacy rate
22. Per Capita income
23. Balanced regional development.
24. Perspective planning and annual planning
25. Green revolution.
26. Buffer Stock
27. Food Secutiry
28. Extractive Industry.
29. Liberalisation.
30. Tertiary Sector
31. Fossil Fuels
32. FDI
33. Balance of Payments.
34. Sustainable Development.
35. Types of environment.
36. TS - iPass
37. Mission Kakatiya



ఎం.అన్నారెడ్డి, సీనియర్ ఫ్యాకల్టీ, హనుమకొండ.




# కేంద్రబడ్జెట్ 2024-25

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ఫిబ్రవరి 1న 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతోందని, సుస్థిరమైన అభివృద్ధే లక్ష్యంగా ఆర్థిక విధానాలు ఉంటాయని ఆర్థిక మంత్రి అన్నారు. ఎన్నికల ముందు బడ్జెట్ ఐనా ఎలాంటి ప్రజాకర్షక పథకాలు ప్రకటించకపోవటం విశేషం.**

**బడ్జెట్ లోని ముఖ్యాంశాలు..**

★ ఎప్పట్లాగే రక్షణ బడ్జెట్‌కు పెద్దపీట వేశారు. గత బడ్జెట్‌తో పోలిస్తే 4 శాతం పెంచి రూ.6.2 లక్షల కోట్లు కేటాయించారు

★ అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ ఆస్పత్రులను నిర్మిస్తామని, మరిన్ని మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

★ ఉపాధి హామీ పథకం కేటాయింపులను 43 శాతం పెంచి 86 వేల కోట్లు చేశారు.

★ వచ్చే ఆర్థిక సంవత్సరానికి మూలధన వ్యయాన్ని భారీగా 11.1 శాతం పెంచి రూ.11,11,111 కోట్లు కేటాయించనున్నట్లు ప్రకటించారు. తద్వారా, ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పన పుంజుకుంటాయని సంకేతాలు ఇచ్చారు.

★ దేశంలో ఐదు ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కులను ఏర్పాటు చేస్తారు.

★ స్వయం సహాయక సంఘాల ద్వారా 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

★ యువతకు నామమాత్ర వడ్డీ లేదా అసలు వడ్డీ లేకుండా దీర్ఘకాలిక రుణాలు అందిస్తారు. ఇందుకోసం లక్ష కోట్ల రూపాయలతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తారు.

★ రైల్వేల్లో కొత్తగా మూడు కారిడార్లు.. పోర్ట్ కనెక్టివిటీ కారిడార్, ఎనర్జీ, మినరల్ అండ్ సిమెంట్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తారు. 41 వేల మామూలు రైలు బోగీలను వందే భారత్ స్టాండర్డ్‌కు అప్‌గ్రేడ్ చేస్తారు. కొత్తగా రోడ్డు-రైలు కారిడార్లను అందుబాటులోకి తెస్తున్నారు.

★ దేశంలో విమానయాన రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఉడాన్ పథకం ద్వారా టైర్-2, టైర్-3 నగరాలకు కూడా విమాన సేవలను అందుబాటులోకి తెచ్చారు.

★ ప్రజా రవాణా కోసం ఈ-బస్సుల వాడకాన్ని ప్రోత్సహిస్తారు.

★ లక్షద్వీప్ సహా దేశవ్యాప్తంగా పర్యాటకాన్ని, స్పిరిచ్యువల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తారు. ఇందుకోసం మౌలిక వసతులు కల్పించడం కోసం ఔత్సాహిక వ్యాపారవేత్తలకు రుణ సదుపాయం కల్పిస్తారు.

★ గత పదేళ్లలో ప్రత్యక్ష పన్నుల వసూళ్లు మూడింతలు పెరిగాయి. వసూలైన పన్నులను దేశాభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి ఉపయోగిస్తున్నారు.

★ కొత్త ట్యాక్స్ విధానంలో రూ.7 లక్షల వరకు ఆదాయపన్ను ఉండదు. ఆదాయపన్ను శ్లాబుల విషయంలో ఎలాంటి మార్పులు లేవు.

★ పీఎం ఆవాస్ యోజన కింద 2 కోట్ల ఇళ్లను నిర్మిస్తారు.

★ రూఫ్ టాప్ సోలార్ ద్వారా కోటి ఇళ్లకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తారు.

★ మధ్యతరగతి ప్రజలు ఇళ్లు కొనుగోలు చేయడం, కట్టుకోవడం కోసం సాయం చేస్తారు.

★ సర్వైకల్ క్యాన్సర్ నివారణకు 9-14 ఏళ్ల మధ్య వయసున్న బాలికలకు వాక్సినేషన్ ప్రక్రియను చేపడతారు.

★ ఆయుష్మాన్ భారత్ పరిధిలోకి ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లను తీసుకొస్తారు.


★ నానో యూరియా తర్వాత నానో డీఏపీని తీసుకొస్తున్నారు.

★ నూనె గింజల ఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించడం కోసం అన్ని విధాలా కృషి చేస్తారు.

★ ప్రపంచంలో అతిపెద్ద పాల ఉత్పత్తిదారు భారత్. కానీ పాల దిగుబడి తక్కువగా ఉంది. పాల ఉత్పాదకత పెంచేందుకు కృషి చేస్తారు.

★ జీఎస్టీ వల్ల 94 శాతం వ్యాపార వర్గాలు సానుకూలంగా ఉన్నాయని ఓ సర్వేలో వెల్లడైంది.

★ గత పదేళ్లలో అందరికీ ఇళ్లు, వంట గ్యాస్, విద్యుత్ అందేలా కృషి చేశాం. 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు అందించడం ద్వారా ఆకలి బాధలు లేకుండా చేశారు.



★ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదంతో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను మలిచే దిశగా పని చేస్తారు.

★ పేదలు, మహిళలు, రైతులు, యువతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుంది.

★ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఈ పదేళ్లలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయట పడ్డారు.

★ ప్రజల ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగాయి. దేశ ప్రజల వాస్తవిక ఆదాయం 50 శాతానికిపైగా పెరిగింది.

★ అంతర్జాతీయంగా యుద్ధ పరిస్థితులు ఉన్నాయి. కోవిడ్ తర్వాత పరిణామాలు మారుతున్నాయి. ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో భారత్ జీ..20 అధ్యక్ష బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించింది.

★ ఇండియా-పశ్చిమాసియా-యూరప్ ఎకనమిక్ కారిడార్ గేమ్ ఛేంజర్ అవుతుంది.

★ 11.8 కోట్ల మంది రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఆర్థిక సాయం అందిస్తున్నారు.

★ దేశ తూర్పు ప్రాంత అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.

★ జాతీయ విద్యా విధానం ద్వారా మార్పులు తెచ్చారు. 3 వేల ఐటీఐలు, ఏడు ఐఐటీలు, 16 ఐఐఐటీలు, 15 ఎయిమ్స్ , 390 యూనివర్సిటీలను ఏర్పాటు చేశారు

**శాఖల వారీగా కేటాయింపులు..**

★ రక్షణ శాఖ: రూ.6.2 లక్షల కోట్లు

★ రవాణా శాఖ, హైవేస్: రూ.2.78 లక్షల కోట్లు

★ రైల్వేలకు: రూ.2.55 లక్షల కోట్లు

★ పౌరసరఫరాలు: రూ.2.13 లక్షల కోట్లు

★ హోం శాఖ: రూ.2.03 లక్షల కోట్లు

★ గ్రామీణాభివృద్ధి: రూ.1.77 లక్షల కోట్లు

★ రసాయనాలు, ఎరువుల శాఖ : రూ.1.68 లక్షల కోట్లు

★ సమాచార శాఖ: రూ.1.37 లక్షల కోట్లు

★ వ్యవసాయ శాఖ, రైతు సంక్షేమం: 1.27 లక్షల కోట్లు

**వివిధ కీలక పథకాలకు కేటాయింపులు ..**

★ ఉపాధి హామీ పథకం: రూ.86 వేల కోట్లు

★ ఆయుష్మాన్ భారత్: రూ.7500 కోట్లు

★ సోలార్ విద్యుత్ (గ్రిడ్): రూ.8500 కోట్లు

★ నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్: రూ.600 కోట్లు

**పన్ను స్లాబుల్లో ఎలాంటి మార్పులేదు**

పన్ను స్లాబుల్లో ఎలాంటి మార్పులేదని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. రూ. 7లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఎలాంటి పన్ను ఉండదు. గతంలో ఎలాంటి పన్నుల స్లాబులు ఉన్నాయో.. వాటినే అమలు చేయనున్నారు. ప్రత్యేక్ష, పరోక్ష పన్నుల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఏళ్ల తరబడి పేరుకుపోయిన 10 వేలు, 25 వేలలోపు వివాదాస్పద ఐటీ పన్ను డిమాండ్లను రద్దు చేశారు. తద్వారా, కోటి మందికి ప్రయోజనం కలుగుతుంది.

**నాలుగు వర్గాలకు అధిక ప్రాధాన్యం..**

కేంద్ర ప్రభుత్వం నాలుగు వర్గాలకు (పేదలు, యువత, మహిళలు, అన్నదాతలు) అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కుల మత ఆర్థిక బేధాలు లేకుండా అన్ని వర్గాలకు సమానమైన అవకాశాలు కల్పిస్తున్నట్లు, 2047 నాటికి దేశంలో పేదరికం లేకుండా చేయాలనే లక్ష్యంగా ఉన్నట్లు ఆర్థిక మంత్రి చెప్పారు.

**80 కోట్ల మందికి ఉచిత రేషన్..**

దేశంలోని పేద ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తున్నారు. దాదాపు 80 కోట్ల మంది దీని ద్వారా లబ్ధి పొందుతున్నారు. రైతులకు మద్దతు ధరను ఎప్పటికప్పుడు పెంచుతున్నారు.

**2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్..**

2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నారు. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశారు.

**పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల మందికి రుణాలు..**

పీఎం స్వానిధి పథకం ద్వారా దేశంలోని సుమారు 78 లక్షల మంది వీధి వ్యాపారులకు తక్కువ వడ్డీకే రుణాలు అందించారు. మరో 2.3 లక్షల మందికి కొత్తగా రుణాలు ఇస్తారు. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ చేశారు. స్కిల్ ఇండియా ద్వారా 1.4 కోట్ల మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చారు.

**పీఎం ముద్ర యోజన..**

పీఎం ముద్ర యోజన ద్వారా దేశంలోని 43 కోట్ల మందికి రుణాలు మంజూరు చేశారు. మొత్తంగా ముద్ర రుణాలు రూ.22.4 లక్షల కోట్లు ఇచ్చారు.

**లాక్‌పతి దీదీ**

మహిళలను లక్షాధికారుల (లాక్‌పతి దీదీ)ను చేసే పథకం కింద ఇప్పటికే కోటి మందిని లక్షాధికారులను చేశామని, రాబోయే ఐదేళ్లలో మరో తొమ్మిది కోట్ల మందిని చేయడమే తమ లక్ష్యమని ఆర్థిక మంత్రి వెల్లడించారు.

**11.8 కోట్ల రైతులకు పీఎం కిసాన్..**


పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన ద్వారా ప్రతి ఏటా 11.8 కోట్ల మంది రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నారు. పీఎం ఫసల్ బీమా యోజన ద్వారా 4 కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోంది.

**'ఐమెక్' (IMEC) ప్రాజెక్ట్**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ.. 'ఐమెక్' (IMEC) ప్రాజెక్ట్ రాబోయే వందేళ్లలో ప్రపంచ వాణిజ్యానికి ఆధారం కానుందని, భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికే ఇది గేమ్‌చేంజర్‌గా మారుతుందని పేర్కొన్నారు. ఐమెక్ మిడిల్ ఈస్ట్ ద్వారా భారతదేశాన్ని యూరప్‌తో అనుసంధానించే ఒక మెగా ప్రాజెక్ట్. ఐమెక్ (IMEC) అంటే... ఇండియా - మిడిల్ ఈస్ట్ - యూరప్ ఎకనామిక్ కారిడార్. గతేడాది సెప్టెంబర్‌లో న్యూ ఢిల్లీ వేదికగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జీ20 సదస్సులో ఈ ప్రాజెక్ట్ ఆమోదించబడింది. ఈ ప్రాజెక్టులో భాగంగా రైలు, జల మార్గాలను వినియోగిస్తారు. ఫలితంగా.. భారీ మౌలిక సదుపాయాలు సృష్టించబడతాయి. భారత్‌లో ముంద్రా, కాండ్లా, నవీముంబయి పోర్టులు ఈ మార్గంలో భాగంగా ఉంటాయి.



- డా॥ వి. సతీష్




★ స్వతంత్ర భారత్‌లో తొలి కేంద్ర బడ్జెట్‌ను 1947 నవంబరు 26న నాటి ఆర్థిక మంత్రి ఆర్కే షణ్ముఖం శెట్టి ప్రవేశపెట్టారు.

★ దేశంలో అత్యధికసార్లు (10) బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్‌దే.

★ బ్రిటిష్ కాలం నుంచి 1999 వరకు ఫిబ్రవరి చివరి పనిదినాన సాయంత్రం 5 గం.లకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టేవారు. ఆర్థిక శాఖ మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా పాత సాంప్రదాయాన్ని మార్చి ఫిబ్రవరి 1ఉదయం 11 గంటలకు ప్రవేశపెట్టడం మొదలుపెట్టారు.

★ జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి పదవిలో ఉండి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

★ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్. వరుసగా ఆరు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా మాజీ ప్రధాని, ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్ పేరిట ఉన్న రికార్డును సమం చేశారు. ఈ క్రమంలోనే మన్మోహన్ సింగ్, యశ్వంత్ సిన్హా, పి.చిదంబరం, అరుణ్ జైట్లీ రికార్డుల్ని అధిగమించారు. వీరు వరుసగా 5 సార్లు చొప్పున బడ్జెట్ ప్రవేశపెట్టారు.

★ బ్రిటిష్ కాలం నుంచి కేంద్ర బడ్జెట్ కాపీల్ని లెదర్ సూట్‌కేస్‌లో తీసుకువచ్చేవారు. 2019లో నిర్మలా సీతారామన్ బాహీ ఖాతాగా పిలిచే ఎరుపు రంగు వస్త్రంలో (క్లాత్ బ్యాగ్) బడ్జెట్ ప్రతులు తీసుకొచ్చారు. దీనిపై జాతీయ చిహ్నం ముద్రించబడి భారతీయ సంస్కృతికి తెరతీశారు.

★ కరోనా సమయంలో డిజిటల్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇప్పటికీ అలాగే కొనసాగుతోంది. కొత్త యాప్ కూడా లాంఛ్ చేశారు. దీంట్లోనే బడ్జెట్ గురించి పూర్తిగా తెలుసుకునే వీలుంది.

సూర్య



APPSC Recent Question Paper, GSMA Paper - I

# GENERAL STUDIES

**ఇటీవల కాలంలో APPSC ప్రశ్నాపత్రాలో కాన్సెప్ట్‌బేస్డ్ ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి. 4 జనవరి 2024న జరిగిన GSMA Paper - I ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలను, జవాబులను ప్రజ్ఞ పాఠకుల అవగాహన కొరకు అందిస్తున్నాం. ముందుగా ప్రశ్నలకు జవాబులు గుర్తించి, కీ తో వాటిని సరిచూసుకోండి. దీని ఆధారంగా గ్రూప్ 2 తో పాటు ఇతర పోటీ పరీక్షలకు మీ ప్రిపరేషన్‌ను మెరుగు పరుచుకోండి...**

(గత వారం తరువాయి...)

**24.వాదన (ఎ) మరియు కారణం (ఆర్) అని పేర్కొన బడిన ఈ క్రింది రెండు వాక్యాలకు సంబంధించి సరైన ఎంపికను ఎంచుకోండి**

**(ఎ) - రిజిస్టర్డ్ పోస్ట్‌తో పోలిస్తే స్పీడ్ పోస్ట్ వేగవంతమైన డెలివరీని అందిస్తుంది.**

**(ఆర్) - రిజిస్టర్ పోస్ట్ అనేది సురక్షితమైన, భద్రమైన, రికార్డ్ ప్రూఫ్ వంటి ప్రత్యేక ఫీచర్లతో కూడిన సాధారణ పోస్ట్ మాత్రమే.**

1. (ఎ) మరియు (ఆర్) రెండూ ఒక్కొక్కటిగా సత్యం మరియు ఆర్ అనేది ఏ యొక్క సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ ఒక్కొక్కటిగా సత్యం మరియు ఆర్ అనేది ఏ యొక్క సరైన వివరణ
3. (ఎ) సత్యం కాని (ఆర్) అసత్యం
4. (ఎ) అసత్యం కాని (ఆర్) సత్యం.

**25.ఈ క్రింది శీతలీకరణములలో ఏధి తక్కువ విషపూరితమైనది?**

1. సల్ఫర్ డయాక్సైడ్
2. క్లోరోఫ్లోరో కార్బన్లు 3. మిథైల్ క్లోరైడ్
4. అమ్మోనియా

**26. ఈ క్రింది పేర్కొన్నవన్నీ మెదడు, వెన్నుపాము మరియు నరాల రుగ్మతలకు సంబంధించిన పరీక్షలు, .... మినహా**

1. మైలోగ్రఫీ 2. ఎలక్ట్రోఎన్సెఫలోగ్రఫీ
3. ఎకోన్సెఫలోగ్రఫీ 4. బ్రోంకోస్కోపి

**27.ఈ క్రింది వానిలో ఏ టీకాలు భారతదేశంలో పిల్లలకు ఇవ్వాల్సిన వయస్సుతో సరిగ్గా జతపర్చబడ్డాయి?**

1. 5-6 సంవత్సరాలు - ధనుర్వాతం మరియు వయోజన డిఫ్తీరియా (టిడి)
2. 9-12 నెలలు - మీజిల్స్ మరియు రుబెల్లా (ఎమ్ఆర్)-1
3. 16-24 నెలలు - ఓరల్ పోలియో వ్యాక్సిన్ (ఓపివి) - 1
4. 6 వారాలు - డిఫ్తీరియా పెర్టుసిన్ మరియు టెటానస్ (డిపిటి) - బూస్టర్ 2

**28.ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) గురించి సరైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.**

1. ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ అనేది ఒక రకమైన అసిస్టెడ్ కార్డియాక్ టెక్నాలజి (ఎఆర్‌టి)
2. ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్‌లో వీర్యం మరియు అండం మానవ శరీరం లోపల ఫలదీకరణం చెందుతాయి.
3. ఐవిఎఫ్ అనేది అండాశయాల నుండి అండాలను తిరిగి పొందడం మరియు ఫలదీకరణం కోసం ప్రయోగశాలలో వాటిని వీర్యంతో మాన్యువల్‌గా కలపడం వంటి సంక్లిష్ట ప్రక్రియ
4. ఫలదీకరణ తర్వాత చాలా రోజుల తర్వాత, ఫలదీకరణ చెందిన అండం (ఇప్పుడు పిండంగా వ్యవహరిస్తారు) మగవారి ముష్కంలో ఉంచబడుతుంది.

**29.జూన్ 2023లో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆవిష్క రించిన భారతదేశానికి కీలకమైన ఖనిజాల జాబితాకు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?**

1. నిపుణుల కమిటి వ్యూహాత్మకంగా ముప్పై ముఖ్యమైన కీలకమైన ఖనిజాలను గుర్తించింది.
2. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా క్లిష్టమైన లోతైన ఖనిజ అన్వేషణపై దృష్టి సారించింది.
3. రక్షణ, వ్యవసాయం, ఇంధనం, ఫార్మాస్యూటికల్, టెలికాం మొదలైన రంగాల అవసరాలను పరిగణనలోకి తీసుకొని భారతదేశం మొట్టమొదటిసారిగా క్లిష్టమైన ఖనిజాల సమగ్ర జాబితాను గుర్తించింది.

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. 1,2 మరియు 3

**30.వరుస ఎలోని సహజ వనరులను వరుస బిలోని ఉత్పత్తులు/సేవలతో (తాజా సాంకేతికతలను ఉపయో గించడం ద్వారా వాటినుండి పొందినవి) జతపరచండి.**

| వరుస ఎ<br>సహజ వనరులు | వరుస బి<br>ఉత్పత్తులు / సేవలు |
|---|---|
| 1. బాక్సైట్ ముడి ఖనిజం | ఎ. అల్యూమినియం ఉత్పత్తులు (డబ్బాలు, కారు భాగాలు) |
| 2. క్రోమియం | బి. స్టెయిన్‌లెస్ స్టీల్, గ్రీన్ గ్లాస్ చర్మాల శుద్ధి |
| 3. కోబాల్ట్ | సి. స్టీల్, జెట్ ఇంజిన్ భాగాలు, కటింగ్ టూల్స్ |

1. 1-ఎ,2-సి,3-బి 2. 1-ఎ,2-బి,3-సి
3. 1-సి,2-బి,3-ఎ 4. 1-బి,2-ఎ,3-సి

**31.వరుస ఎ లోని వర్గాన్ని వరుస బి లోని వాటి లక్షణా లతో జతపరచండి.**

| వరుస ఎ<br>(ఫైలం) | వరుస బి<br>(లక్షణాలు) |
|---|---|
| 1. పోరిఫెరా | ఎ. ఓస్టియా మరియు ఓస్కులం ఉనికి |
| 2. సినిడారియా | బి. రెండు రూపాల్లో - పాలిప్ మరియు మెడుసా లభిస్తుంది |
| 3. ఆర్థ్రోపొడా | సి. కలుపబడిన ఉపాంగాలను కలిగి ఉంది. |

1. 1-ఎ,2-సి,3-బి 2. 1-ఎ,2-బి,3-సి
3. 1-సి,2-బి,3-ఎ 4. 1-బి,2-ఎ,3-సి




**32.ఈ క్రింది వాటిలో విసర్జన వ్యవస్థలోని భాగాలు ఏవి?**

1. బౌమన్ గుళిక మరియు పెద్దపేగు
2. డిస్టల్ కన్వొలేటెడ్ టూబ్యూల్ మరియు పురీషనాళం
3. బౌమన్ గుళిక మరియు హెన్లే లూప్
4. వర్మిఫార్మా అపెండిక్స్ మరియు ఇలియమ్

**33.ఈ క్రింది వాటిలో ఏది మానవ ఉదరంలో భాగం కాదు?**

1. ఫండస్ 2. పైలోరిక్
3. సెరోసా 4. కార్డియాక్

**34.ఈ క్రింది వాటిలో ఏవి కేవలం ప్రొటీన్లు?**

1. కెరాటిన్ మరియు మైయోసిన్
2. ఇన్సులిన్ మరియు ఫ్రక్టోజ్
3. అల్బుమిన్ మరియు మాల్టోస్
4. సుక్రోజ్ మరియు మాల్టోస్

**35.విటమిన్లు వాటి లోపంతో వ్యాధులు సరిగ్గా జత పర్చబడిన దాన్ని ఎంచుకోండి.**

1. విటమిన్ బి1 (థయామిన్) - హానికరమైన రక్తహీనత (హిమోగ్లోబిన్‌లో ఆర్‌బిసి లోపం)
2. విటమిన్ బి2 (రిబోఫ్లావిన్) - చెయిలోసిన్ (నోరు మరియు పెదవుల మూలల్లో పగుళ్లు), జీర్ణరుగ్మతలు మరియు చర్మం మండే అనుభూతి
3. విటమిన్ ఇ - రక్తం గడ్డకట్టే సమయాన్ని పెంచుతుంది.
4. విటమిన్ కె - ఆర్‌బిసిల పెళుసుదనం మరియు కండరాల బలహీనత పెరుగుతుంది.

**36. అనోరెక్సియా మరియు బులీమియా .............. రుగ్మతల రకాలు.**

1. నిద్ర 2. ఆహారం తినడం
3. నేర్చుకోవడం 4. వ్యక్తిత్వం

**37.వాదన (ఎ) మరియు కారణం (ఆర్) అని పేర్కొన బడిన క్రింది రెండు వాక్యాలకు సంబంధించి సరైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.**

(ఎ) - సముద్రంలోని బయోమాస్ పిరమిడ్ సాధారణంగా విలోమంగా ఉంటుంది.

(ఆర్) - చేపల జీవపదార్థం ఫైటోప్లాంక్టన్ కంటే చాలా ఎక్కువ.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ ఒక్కొక్కటిగా సత్యం మరియు ఆర్ అనేది ఏ యొక్క సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ ఒక్కొక్కటిగా సత్యం మరియు ఆర్ అనేది ఏ యొక్క సరైన వివరణ
3. (ఎ) సత్యం కాని (ఆర్) అసత్యం
4. (ఎ) అసత్యం కాని (ఆర్) సత్యం.

**38. డైరీ మిల్క్ పైన ఏర్పడే ప్రొటీన్ యొక్క స్టిక్కీ ఫిల్మ్‌ను కింది వాటిలో ఏది సూచిస్తుంది?**

1. లాక్టోడెర్మ్ 2. కేరలాక్టిన్
3. లాక్టోకెరాన్ 4. కెరాడెర్మిన్

**39.1856 నాటికి ఆంధ్రలో ఎన్ని కలెక్టరేట్లు ఉండేవి?**

1. 6 2. 7 3. 8 4. 9

**40.ఆంధ్రాలో సహాయ నిరాకరణ ఉద్యమంలో అత్యంత ముఖ్యమైన సంఘటనలలో ఒకటి, ఆంధ్రాలోని ....... జిల్లా బాపట్ల తాలూకాలోని పెదనందిపాడు ఫిర్కాలో పన్ను చెల్లించవద్దనే ప్రచారం జరగడం.**

1. తూర్పుగోదావరి 2. గుంటూరు
3. విశాఖపట్నం 4. కడప

**41.ఈ క్రింది ఏ ఆంధ్ర పట్టణంలో స్వదేశీ ఉద్యమాన్ని ప్రోత్సహించేందుకు 1907 ఫిబ్రవరిలో యువకులు బాల భారతి సమితి అనే సంఘాన్ని స్థాపించారు?**

1. విశాఖపట్నం 2. విజయనగరం
3. రాజమండ్రి 4. కాకినాడ

**42. ఆంధ్రాలోని పుత్తూరు-రేణిగుంట మధ్య రైలు మార్గాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?**

1. 1859 2. 1861
3. 1862 4. 1865

**43.బ్రిటీష్ రాజు పాలన కంటే ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలోనే రైతులు మెరుగ్గా ఉన్నారని 1875 అక్టోబర్‌లో వ్యాఖ్యానించిన తెలుగు పత్రిక ఈ క్రింది వాటిలో ఏది?**

1. లోకరంజని 2. విశిష్టాద్వైత ప్రకాశిక
3. ఆంధ్రమాత 4. హితవాది

**44.ఈ క్రింది ఏ సంవత్సరంలో గంజాం కరువు అని పిలువబడే అత్యంత తీవ్రమైన కరువు ఏర్పడింది?**

1. 1860-1861 2. 1865-1866
3. 1891-1892 4. 1899-1900

**45.1861లో మద్రాసు స్థానిక సంఘం పిటిషన్‌లో మేతుర్పా అంటే ఏమిటి?**

1. ఇది విద్యపై పన్ను
2. ఇది వాణిజ్యం మరియు వృత్తులపై పన్ను
3. ఇది పర్యాటకంపై పన్ను
4. ఇది ఇళ్ళ నిర్మాణంపై పన్ను

**46.జిల్లా బందీ విధానాన్ని సాలార్‌జంగ్ ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?**

1. 1865 2. 1867
3. 1874 4. 1881

**47.కిందివాటిలో సాలార్‌జంగ్ 1873లో కులీనుల పిల్లల కోసం స్థాపించిన విద్యాసంస్థ ఏది?**

1. సిటీ హై స్కూలు
2. చందర్‌ఘాట్ ఉన్నత పాఠశాల
3. మదరసా-ఎ-ఐజ్జా
4. మదరసా-ఎ-అలియా

**48.ఆంధ్రా యూనివర్సిటీకి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?**

1. 26 ఏప్రిల్ 1926న గుంటూరులో ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రెసిడెన్సీలోని అన్ని తెలుగు జిల్లాల అధికార పరిధిలో ప్రారంభించబడినది.
2. కట్టమంచి రామలింగారెడ్డి తొలి ఉపకులపతి అయ్యారు
3. కె.వి.రెడ్డి నాయుడు ఆంధ్రా యూనివర్సిటీని తెలుగు విశ్వవిద్యాలయంగా పిలవాలని కోరారు.
4. 1919 సంస్కరణల కింద మొదటి న్యాయ మంత్రిత్వశాఖ ఏర్పడిన తర్వాత, విశాఖపట్నం జిల్లాకు చెందిన ఎం. సూర్యనారాయణ ఆంధ్రకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం శాసన మండలిలో తీర్మానం చేసారు.

**49.రాయలసీమ, నెల్లూరు వ్యవసాయ, ఆర్థిక ప్రయో జనాల పరంగా త్వరితగతిన అభివృద్ధి చెందేందుకు నీటిపారుదల సౌకర్యాన్ని నిర్ధారించే ప్రక్రియలో భాగంగా ఈ ప్రాంతాలకు ప్రయోజనకరంగా ఉండటానికి క్రింది ఒప్పందాలలో ఏది ముఖ్యంగా తుంగభద్ర, కృష్ణా, పెన్నా జలాల వినియోగానికి సంబంధించి ప్రధాన ప్రాజెక్టులపై పదేళ్ళపాటు ప్రత్యేక దృష్టి సారించింది?**

1. శ్రీ అన్న ఒప్పందం
2. శ్రీ జల్ ఒప్పందం
3. శ్రీ బాగ్ ఒప్పందం
4. శ్రీ నిధి ఒప్పందం.

**50.సాలార్‌జంగ్ సమయంలో న్యాయవ్యవస్థలో సంస్కరణ లకు సంబంధించి కింది వాటిలో ఏది సరిగ్గా జతపర్చబడింది?**

1. హైదరాబాద్‌లోని హైకోర్టు - బుజంగ్ దివానీ అదాలత్
2. కోర్ట్ ఆఫ్ అప్పీల్ లేదా సుప్రీం కోర్టు - మజ్లిస్ - ఇ - మురాఫా
3. సివిల్ కోర్టు - ఫౌజ్దారీ అదాలత్
4. క్రిమినల్ కోర్ట్ - మహ్కమా - ఇ - సదర్

**51.1901 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనాభా ఎంత?**

1. 1,30,71,874 2. 1,40,71,874
3. 1,50,71,874 4. 1,60,71,874

**52.1911 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో లింగ నిష్పత్తి (1000 మంది పురుషులకు స్త్రీల సంఖ్య) ఎంత?**

1. 991 2. 999
3. 1004 4. 1010

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 24)2 | 25)2 | 26)4 | 27)2 | 28)3 |
| 29)4 | 30)2 | 31)2 | 32)3 | 33)3 |
| 34)1 | 35)2 | 36)2 | 37)1 | 38)1 |
| 39)3 | 40)2 | 41)3 | 42)3 | 43)1 |
| 44)2 | 45)2 | 46)1 | 47)4 | 48)1 |
| 49)3 | 50)2 | 51)1 | 52)4 | |

# AP Intermediate Model Question Papers

## ఇంటర్ ప్రథమ సంవత్సరము
## ఎకనామిక్స్ పేపర్-1

**సెక్షన్-ఎ**

**1. క్రింది ప్రశ్నలలో మూడింటికి సమాధానం వ్రాయండి.**

1. తరహానుసరించే ప్రతిఫలాల సూత్రమును వివరించండి?
2. ఏకస్వామ్యములో ధర నిర్ణయాన్ని వివరించండి?
3. సమోపాంత ప్రయోజన సూత్రమును రేఖాచిత్రం ద్వారా వివరించండి?
4. కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతమును రేఖాచిత్రము ద్వారా వివరంచండి?
5. జాతీయ ఆదాయంలో వివిధ భాగాలు గురించి వ్రాయండి.

**సెక్షన్-బి**

**II. ఈ క్రింది ప్రశ్నలలో ఎనిమిదింటికి మాత్రం సమాధానము వ్రాయండి.**

6. ద్రవ్యోల్బణ రకాలను వివరించండి?
7. డిమాండు రేఖ ఎందుకు ఎడమ నుండి కుడికి క్రిందికి వాలి ఉంటుంది?
8. ప్రభుత్వ ఆదాయ మార్గాలను తెలపండి?
9. ధర డిమాండు వ్యాకోచత్వ రకాలను వివరించండి?
10. అంతర్గత ఆదాలను గురించి వివరించండి?
11. రాబిన్స్ కొరత నిర్వచనమును వివరించండి?
12. ద్రవ్య విధులను తెలపండి?
13. వాస్తవిక వేతనాలను నిర్ణయించే అంశాలను తెలపండి?
14. ఋణ విమోచన పద్ధతులను వివరించండి?
15. సప్లయిని నిర్ణయించే అంశాలను వివరించండి?
16. చిత్రపటాలు ఎన్ని రకాలు వివరించండి?
17. అర్ధశాస్త్రము - గణాంక శాస్త్రము మధ్య తేడాలను తెలపండి?

**సెక్షన్-సి**

**III. ఈ క్రింది వాటిలో ఏవేని 15 ప్రశ్నలకు సమాధానము రాయండి.**

18. జె.బి.సే మార్కెట్ సూత్రం
19. ఋణ విమోచనం
20. మధ్యగతం
21. ధర విచక్షణ
22. వయార్థ ఆదాయం
23. తలసరి ఆదాయం
24. కృత్రిమ భాటకం
25. ఆర్డినల్ ప్రయోజనం
26. మాధ్యమిక వస్తువులు
27. ఆర్థిక వస్తువులు
28. అవకాశ వ్యయం
29. వస్తుమార్పిడి
30. సార్ధక డిమాండ్
31. పరిమిత స్వామ్యము
32. స్థూలలాభం
33. ఉత్పత్తి ఫలం
34. డిమాండు ఫలం
35. వినియోగదారుని సమతౌల్యం
36. ఉపాంత ప్రయోజనం 37. బాహుళకం

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం
## అర్ధశాస్త్రము - ఎకనామిక్స్ పేపర్-II

**సెక్షన్-ఎ**

**I. క్రింది వాటిలో ఏవేని మూడు ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.**

1. భారతదేశ వ్యవసాయంలో అల్పఉత్పాదనకు గల కారణాలను తెలపండి?
2. పేదరికానికి గల కారణాలను వివరించండి?
3. జనాభా పెరుగుదలకు గల కారణాలను వివరించండి?
4. భారతదేశ ఆర్థిక వ్యవస్థ లక్షణాలను వివరించండి?
5. చిన్నతరహా పరిశ్రమల పాత్రను వివరించండి?

**సెక్షన్-బి**

**II. క్రింది వాటిలో ఏవేని ఎనిమిది ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.**

6. ప్రాంతీయ అసమానతలకు గల కారణాలను తెలపండి?
7. పర్యావరణ అనుగట్టకాలను వివరించండి?
8. లోరేంజ్ వక్రరేఖను వివరించండి?
9. వ్యవసాయ మార్కెట్‌లోని లోపాలను తెలపండి?
10. నాబార్డ్ విధులను రాయండి?
11. భారతదేశంలో వ్యవసాయ శ్రామికుల స్థితిగతులను తెలపండి?
12. నిరుద్యోగానికి గల కారణాలను తెలపండి?
13. జాతీయ జనాభా విధానం-2000 వివరించండి?
14. ఆర్థికవృద్ధి ఆర్థికాభివృద్ధి మధ్య తేడాలను వివరించండి?
15. పర్యాటకం యొక్క ప్రాధాన్యతను తెలపండి?
16. జిఎటిటి మరియు డబ్ల్యుటిఓ మధ్య భేదాలను వివరించండి?
17. 12వ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను వివరించండి?

**సెక్షన్ - సి**

**III. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని 15 ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.**

18. ప్రణాళికా విరామం
19. ట్రిప్ మరియు ట్రిమ్స్
20. గాలి కాలుష్యం
21. ప్రచ్ఛన్న నిరుద్యోగిత
22. నీటిపారుదల సౌకర్యాలు
23. సుస్థిరతతో కూడిన వృద్ధి
24. ఫిషర్ ఇండెక్స్ సూత్రం
25. వ్యాప్తి
26. క్రమవిచలనం
27. రైతు బజార్
28. యస్ఐడిబిఐ
29. పారిశ్రామిక క్షేత్రాలు
30. మార్కెట్ దశలు
31. ఆర్థికాభివృద్ధి
32. జనాభా విస్ఫోటనం
33. మానవ వనరుల అభివృద్ధి
34. జననీ సురక్ష యోజన
35. ఐడిబిఐ
36. ఆవరణ వ్యవస్థ
37. ప్రణాళికా సంఘము.


### రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. తెలుగు పత్రికలలో విద్యకు సంబంధించిన అనుబంధాలలో ప్రత్యేక స్థానం పొందిన 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీఎస్పీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్సెస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగలఅధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ'ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.


## SENIOR INTER
## ECONOMICS - II

**Section - A**

Answer any THREE. Each question carries 10 Marks. 3 x10 =30 Marks

1. Define Small Scale Industry. Explain the importance of Small Scale industries in Indian Economy. What are the problems faced by Small Scale Industries?
2. What are the Remedial measures in rapid growth of population?
3. Explain the features of Indian Economic System?
4. What are the causes for rapid population growth in India? Mention prevention steps for it.
5. What are the causes for low productivity in agriculture in India? Suggest some measures to improve it.

**Section - B**

Answer any EIGHT. Each question carries 5 Marks. 8x5 = 40 Marks

6. What are the indicators of Economic development?
7. Mention the features of W.T.O
8. Explain the causes for Unemployment in India.
9. Explain any five causes for inequalities in the distribution of Income and Wealth.
10. Mention the reasons for failure of Cooperative Farming.
11. Explain the Role of NABARD in the field of agriculture and Rural credit.
12. Critically examine the industrial policy resolution - 1991.
13. Explain the aims of 12th Five Year Plan.
14. What is Tertiary Sector? Write about importance of Tertiary Sector in India.
15. Explain the causes of Regional Imbalances in Andhra Pradesh.
16. Explain the Components of Environment.
17. Explain the Welfare Programmes in Andhra Pradesh.

**Section - C**

Answer any FIFTEEN. Each question carries 2 Marks. 15x2 = 30 Marks.

18. Range
19. Janani Suraksha Yojana
20. LIC
21. Balanced Reginal Development
22. TRIPS - TRIMS
23. Ecology 24. Soil Erosin
25. NITI Ayog
26. Infrastructural facilities
27. Economic Development
28. Human Capital
29. Urbanization
30. TRIMS 31. Rythu Bazar
32. Agmark
33. Percapita income
34. Industrial Estate
35. Bio Diversity
36. Planning Commission
37. Fragmentation of land Holdings

## JUNIOR INTER
## ECONOMICS - I

**Section - A**

Answer any THREE. Each question carries 10 Marks. 3 x10 =30 Marks

1. What is National Income? Explain various components of National Income.
2. Explain the concept of Effective Demand with the help of the diagram.
3. Explain the "Law of Returns to Scale" with suitable diagram?
4. Explain the Economics of Large Scale production.
5. What is Perfect market? Explain how price is determined under Perfect Competition.

**Section - B**


Answer any EIGHT. Each question carries 5 Marks. 8x5 = 40 Marks

6. Explain the Circular flow of income with suitable diagram.
7. Why does demand curve slope downwards from left to right?
8. Explain the types of Price Elasticity of demand.
9. List out the properties of indifference curve.
10. What are the determinants of supply?
11. Explain the various types of Utility.
12. Explain the relationship between Average cost and Marginal Cost?
13. What is Monopoly? Explain the features Monopoly.
14. Explain the types of Markets.
15. What are the sources of Public Revenue?
16. What are the functions of Money?
17. Explain the difference between the Economics and Statistics.

**Section - C**

Answer any FIFTEEN. Each question carries 2 Marks. 15x2 = 30 Marks.

18. Capital
19. Equilibrium Price
20. Quasi Rent
21. Transfer Earnings
22. Duopoly
23. Gross Interest
24. Disposable Income
25. Intermediatary Goods
26. Wealth
27. Cardinal Utility
28. Giffen goods
29. Production function
30. Precapita income
31. Price Discrimination
32. Opportunity Cost
33. Laissez-faire
34. JB Says law of market
35. Liquidity
36. Define Mode with Example
37. Pie Diagram





Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering College, Angallu

# ఆంధ్రప్రదేశ్ నూతన జిల్లాల వివరాలు

**1. శ్రీకాకుళం జిల్లా**
- 1950 ఆగష్టు 15న ఆవిర్భావం (విశాఖ నుండి)
- విస్తీర్ణం : 4,591 చ.కి.మీ.
- జనాభా : 21.914 లక్షలు
- తీర కోస్తా ప్రాంతం : 193 కి.మీ.
- మండలాలు : 30
- రెవిన్యూ డివిజన్లు : 3 (పలాస, టెక్కలి, శ్రీకాకుళం)
- నాలి గ్రానైట్‌కు జిల్లా ప్రసిద్ధి.
- పలాస జీడిపప్పు ఉత్పత్తికి ప్రసిద్ధి.
- విత్తనాభివృద్ధి క్షేత్రం – పెద్దపేట.
- శ్రీకాకుళం లాంగుల్యా నదీ తీరాన ఉంది.
- పొందూరు ఖద్దరుకి ప్రసిద్ధి చెందినది.
- మాంగనీస్ ఉత్పత్తిలో ప్రథమ స్థానం.
- గోగు పరిశోధనా కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం, ఏరువాక కేంద్రం – ఆముదాల వలస
- తేలినీలాపురం, తేలుకుంచి పక్షుల అభయారణ్యం. పెలికాన్లు మరియు పెయింటెడ్ కొంగలు సైబీరియా బారువ ఒకప్పుడు ముఖ్యమైన ఓడరేవు.
- కళింగపట్నం యూరోపియన్ వ్యాపారులు దీనిని ఒక నౌకాశ్రయంగా మార్చారు.
- ముఖలింగేశ్వర స్వామి, భీమేశ్వరస్వామి, సోమేశ్వర స్వామి ఆలయాలున్నాయి.
- **ప్రాజెక్టులు :** మడ్డువలస, దాబర్సింగి, గొట్టా బ్యారేజి, బిబిఆర్ వంశధార ప్రాజెక్టు.

**2. విజయనగరం**
- 1979 జూన్ 01న ఆవిర్భావం (శ్రీకాకుళం మరియు విశాఖపట్నం నుండి కొన్ని భాగాలను తీసుకొని)
- విస్తీర్ణం : 4,122 చ.కి.మీ.
- జనాభా : 19.308 లక్షలు.
- మండలాలు : 27
- శృంగవరపు కోట మండలంలోని శంకరం గుట్ట 1615 మీ. ఎత్తైన శిఖరం.
- **జిల్లాలోని ముఖ్యమైన నదులు :** నాగావళి, గోస్తని, సువర్ణముఖి, చంపావతి, వేగావతి, గోముఖి, శారద, జంఝావతి
- సంగీత పరికరాలు బొబ్బిలిలో తయారుచేస్తారు. (సరస్వతి వీణ)
- నెల్లిమర్ల మాంగనీసు ఖనిజానికి కేంద్రం.
- జనపనార ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్‌లో అగ్రగామి జిల్లా.
- **ప్రాజెక్టులు :** ఆండ్రా, టెంకాడ, తారకరామ తీర్థ సాగరం, తాటిపూడి, వట్టిగెడ్డ, వెంగళరాయ సాగర్.
- జిల్లాలో తీరకోస్తా ప్రాంతం : 28 కి.మీ.
- చీపురుపల్లి మండలంలో క్వార్ట్జ్, గ్రానైట్ నిల్వలు ఉన్నాయి.
- గరివిడి, మెరక ముడియం మండలాల్లో మాంగనీస్, కంకర, లైమ్‌స్టోన్ నిల్వలు
- **జిల్లాలో ప్రధాన పర్వత శ్రేణులు :** దుమ కొండ, అంటికొండ, పాలకొండ, కొదగండి, మరియు గామటి కొండ.
- పూసపాటిరేగ మరియు భోగాపురం మండలాల్లోని 8 ప్రధానగ్రామాలలో మత్స్యకారుల జనాభా ఉంది.
- బొబ్బిలి యుద్ధం ఈ జిల్లాలోనే జరిగింది.
- భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం– భోగాపురంలో కలదు.
- విద్యుత్ ఉత్పత్తి కేంద్రం – సీతానగరం, అప్పయ్యపేటలో కలదు.
- రామతీర్థం (బౌద్ధ, జైన మత కేంద్రం) పుణ్యగిరి
- గోవందపురం (ముక్తిదామం, దంతపురి (పురాతన బౌద్ధ స్థూపం)

**3. పార్వతీపురం మన్యం**
- 2022 ఏప్రిల్ 04న ఆవిర్భావం (శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లల నుండి కొన్ని భాగాలను తీసుకొని)
- విస్తీర్ణం : 3659 చ.కి.మీ.
- జనాభా : 9.253 లక్షలు
- మండలాలు : 15
- రెవిన్యూ డివిజన్లు : పార్వతీపురం, పాలకొండ
- జిల్లాలోని గిరిజన జాతులు : జటాపు, కొండదొర, సవర, గదబ, మన్నెదొర, ముఖదొర
- వ్యవసాయ పరిశోధన కేంద్రం : సీతంపేట
- జంఝావతి నదిపై దేశంలోనే మొట్టమొదటి రబ్బరు డ్యామ్‌ని 2006లో నిర్మించారు.
- కాశీ విశ్వేశ్వర ఆలయం అడ్డపూసలో కలదు. (ఈ ఆలయంలోని శివలింగం పౌర్ణమి నుండి అమావాస్య వరకు తెల్లగా మరియు అమావాస్య నుండి పౌర్ణమి వరకు నల్లగా కనిపిస్తుంది)
- **ప్రాజెక్టులు :** జంఝావతి రిజర్వాయర్, పెద్దగడ్డ, రిజర్వాయర్, పెద్దకళం ప్రాజెక్టు, సూరంపాలెం రిజర్వాయర్
- జలపాతాలు : తోనం, తాడికొండ, దుర్గపాడు.
- **ప్రసిద్ధ దేవాలయాలు :** తోటపల్లి కోదండరామ దేవాలయం, శంబర పోలమాంబ ఆలయం (గోముఖి నది ఒడ్డున)
- మచ్‌కుండ్ నదిపై డుడుమ జలపాతం కలదు.




## జనరల్ నాలెడ్జ్

(మచ్‌కుండ్ జల విద్యుత్ డుడుమ జలపాతం సమీపంలో ఉంది ఇది. ఆంధ్రప్రదేశ్ – ఒడిస్సా–ఉమ్మడి ప్రాజెక్టు
- కురుపాం ప్యాలెస్ – 1878లో నిర్మించారు. (సున్నంతో తయారు)
- ప్రముఖ వ్యక్తులు : ఆదిభట్ల నారాయణ దాసు (హరికథా పితామహుడు)

**4. అల్లూరి సీతారామరాజు**
- విస్తీర్ణం : 12,251 చ.కి.మీ. జిల్లా కేంద్రం : పాడేరు
- జనాభా : 9.54 లక్షలు
- మండలాలు : 22
- **ప్రాజెక్టులు :** తోటపల్లి బ్యారేజి, భూపతిపాలెం రిజర్వాయర్, మద్దిగెడ్డ రిజర్వాయర్, ముసురుమిల్లి రిజర్వాయర్, సూరంపాలెం రిజర్వాయర్.
- పర్యాటకం : అరకులోయ (లంబసింగి –రాష్ట్రంలో అత్యల్ప ఉష్ణోగ్రత). లంబసింగిని ఆంధ్రా కాశ్మీర్ అంటారు.
- జిందగడ : (తూర్పుకనుమల్లో ఎత్తైన శిఖరం)
- బొర్రా గుహలు : (బొర్రా అనగా ఒడిషా భాషలో రంధ్రం)
- అనంతగిరి కొండలు (కాఫీ తోటలు)
- పాడేరు, లోతుగడ్డ, రాజేంద్రపాలెం, మత్స్యగుండం
- కాఫీ, పసుపు, అల్లం, పైనాపిల్, జాక్‌ఫ్రూట్, జీడిపప్పు, కూరగాయలు ఉత్పత్తికి ప్రసిద్ధి గాంచిన జిల్లా.
- బాక్సైట్ నిక్షేపాలకు ప్రసిద్ధి గాంచిన జిల్లా.
- ఈ జిల్లాలో చింతపల్లి మండలం తాజంగి గ్రామంలో రామడోలు పండుగ జరుపుకుంటారు.
- రంపచోడవరంలో గోదావరి ప్లైవుడ్ యూనిట్ కలదు. మారేడుమిల్లి (సహజజలపాతం) కొత్తపల్లి జలపాతాలు, పాపికొండ జాతీయ ఉద్యానవనం.
- రూబీ మైకా ఈ జిల్లాలో లభించే ముఖ్య ఖనిజం

**5. విశాఖపట్నం**
- విస్తీర్ణం : 1048 చ.కి.మీ. (ఇది రాష్ట్రం విస్తీర్ణంలో 0.64% మాత్రమే)
- మండలాలు : 11
- జనాభా : 19,595
- దీనిని పూర్వం విజగపట్నం, వాల్తేరుగా పిలిచేవారు.
- ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఇది ఆంధ్రప్రదేశ్‌లో అతిపురాతన విశ్వవిద్యాలయం.
- డాల్ఫిన్‌నోస్ కొండ ద్వారా విశాఖ ఓడరేవు సంరక్షించబడుతోంది.
- గంగవరం ఓడరేవు (దేశంలో అత్యంత లోతైన ఓడరేవు)
- దేశంలో 18వ రైల్వేజోన్ : దక్షిణ కోస్తా రైల్వే జోన్ – విశాఖ.
- పర్యాటకం : సింహాచలం (సింహాద్రి అప్పన్నగా పిలిచే వరాహలక్ష్మి నరసింహస్వామి)
- క్రీడా మైదానాలు : డా. వై.ఎస్. ఆర్. క్రికెట్ స్టేడియం, పోర్ట్ ఇండోర్ స్టేడియం, సర్వభారతి ఇండోర్ స్టేడియం, ఇందిరా ప్రియదర్శిని.
- రామకృష్ణ బీచ్, రిషికొండ బీచ్, భీముని పట్నం బీచ్, మంగమూరి పేట బీచ్, యారాడ బీచ్, గంగవరం బీచ్, అప్పికొండ బీచ్
- కైలాసగిరి, డాల్ఫిన్‌నోస్ కొండ (దీనిపై లైట్ హౌస్ ఉంది). కాళీ దేవాలయం, కురుపం సమాధి.
- తొట్లకొండ బౌద్ధక్షేత్రం, బావికొండ బౌద్ధక్షేత్రం (రుషికొండ)
- కొండకర్ల ఆవ ఒక పక్షుల సంరక్షణ కేంద్రం.
- భీమిలి బీచ్ గోస్తని నది యొక్క ముఖద్వారం వద్ద ఉంది.
- పావురాలకొండ (చంద్రవంక ఆకారపు లోయతో విస్తరించి ఉంది)
- జియోహాఫ్ (ఎర్రమట్టి దిబ్బలు), అప్పికొండ (కపిలకొండ)

**6. అనకాపల్లి**
- విస్తీర్ణం : 4,292 చ.కి.మీ.
- జనాభా : 17.270 లక్షలు
- మండలాలు : 24
- దేశంలో రెండవ అతిపెద్ద బెల్లం మార్కెట్‌ను కలిగి ఉంది.
- అనకాపల్లి జిల్లా చెరుకు ఉత్పత్తికి ప్రసిద్ధి.
- నర్సీంపట్నం – జీడిపప్పుకు ప్రసిద్ధి
- చెరుకు పరిశోధనా కేంద్రం – అనకాపల్లి
- అనకాపల్లి మారుపేర్లు – అనియాంకపల్లి, అనేకపల్లి, విజయపురి, వెనియాపాలి, కనకపురి, బెల్లంపట్నం.
- అనకాపల్లి పట్టణం పవిత్ర శారదానది పక్కన ఉంది.
- ఈ జిల్లాలోని ఏటికొప్పాక లక్కబొమ్మలకు ప్రసిద్ధి. (శ్రీ సి.వి.రాజ ఏటికొప్పాక బొమ్మల తయారీలో సంప్రదాయ పద్ధతిని పరిరక్షించినందుకు 2023లో పద్మశ్రీ అవార్డు అందుకున్నారు)
- నీటిపారుదల ప్రాజెక్టులు :
  1. తాండవ రిజర్వాయర్ (శ్రీ రాజా సాగి సూర్యనారాయణ రాజు తాండవ రిజర్వాయర్)
  2. రైవాడ రిజర్వాయర్ ప్రాజెక్టు (శారదనది) జాజిగెడ్డ రిజర్వాయర్
- ప్రాంతాలు : శంకరం (బౌద్ధ క్షేత్రం), బొజ్జన్న కొండ మరియు లింగాలకొండ (బౌద్ధమతం గల రాతిగుహలు), లింగాల మెట్ట, పంచదార్ల గ్రామం (కోటి లింగాలు), బలిగట్టం (వరాహనది), కొండకర్ల పక్షుల అభయారణ్యం.

**7. కాకినాడ**
- విస్తీర్ణం : 3,019 చ.కి.మీ.
- జనాభా : 20,923 లక్షలు
- 2022 ఏప్రిల్ 04న కాకినాడ జిల్లా ఆవిర్భావం.
- మండలాలు 21
- ఆసియాలోనే తొలి బయో డీజిల్ ప్లాంట్‌ను కాకినాడలో ఏర్పాటు చేస్తున్నారు.
- సామర్లకోటలో దక్కన్ షుగర్స్, పిఠాపురంలో కిర్లంపూడి షుగర్‌మిల్స్ కలవు.
- సంగీత వాయిద్య పరికరాల తయారీ పరిశ్రమ పిఠాపురంలో కలదు.
- జాతీయ జలమార్గం –4: కాకినాడ నుండి పుదుచ్చెరి వరకు
- పెద్దాపురం చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి.
- ప్రాజెక్టులు : పంపా రిజర్వాయర్ ప్రాజెక్టు
- సుబ్బారెడ్డి సాగర్ ప్రాజెక్టు (కుంతీదేవి వాగు)
- పంపా రిజర్వాయర్ అన్నవరం వద్ద కలదు.
- కాకినాడ బీచ్ (ఎన్టీఆర్ బీచ్) – జలక్రీడలు ప్రత్యేకం.
- పెద్దాపురం పాండవుల మెట్ట (ఇక్కడ భీముని పాదాలను చూడవచ్చు).
- సామర్లకోట (పంచారామాలలో ఒకటి. కుమారరామం లేదా భీమారామం)
- తలుపులమ్మ కోన, అన్నవరం, గోల్లల మామిడాడ
- పిఠాపురం (కుక్కుటేశ్వర స్వామి ఆలయం), తొలి తిరుపతి.
- ఆంధ్ర శబరి మల : శంకవరం మండలం, పెద్దా మల్లాపురం గ్రామంలో కలదు.
- ఆదుర్రు (బౌద్ధ స్థూపాలు). ఉప్పాడ (నూలు చీరలకు ప్రసిద్ధి)
- దత్త తీర్థయాత్ర.


**8. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ**
- విస్తీర్ణం : 2,083 చ.కి.మీ.
- జనాభా : 17,191 లక్షలు
- మండలాలు : 22
- కోనసీమ పీచు వస్తువులకు ప్రసిద్ధి
- కోనసీమను ఆంధ్రప్రదేశ్ ధాన్యాగారం అని పిలుస్తారు.
- గౌతమి, వశిష్ఠ శాఖల మధ్యగల ప్రాంతాన్ని కోనసీమగా పిలుస్తారు.
- కోనసీమను ఆంధ్ర హాలీవుడ్ అని పిలుస్తారు.
- కోనసీమ జిల్లాను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాగా 2022 జూన్ 24న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్చింది.
- దక్షిణ కాశీగా పేరొందిన ప్రాంతం ద్రాక్షారామం
- అంతర్వేది : వశిష్ఠ నది సంగమం చెందే ప్రాంతంలో త్రికోణాకారపు ప్రాంతం.
- డిండి: ఈ గ్రామం ఒకప్పుడు దీవిగా ఉండేది.

(మిగతా 11వ పేజీలో..)



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# అద్వానీకి అత్యున్నత పౌర పురస్కారం..




**ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా అట్టడుగు స్థాయి నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించిన అద్వానీ స్వయంకృషితో ఉప ప్రధానిగా ఎదిగారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి అడుగులు పడటంలో జరిగిన పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. రెండు లోక్‌సభ సీట్లు ఉన్న పార్టీని అనతికాలంలోనే బలోపేతం చేసి అధికార పార్టీగా ఎదిగేలా చేశారు. ఏ పదవైనా అంకిత భావంతో నిర్వర్తించారు. అద్వానీకి భారతరత్న పురస్కారం ప్రకటించిన సందర్భంగా ఆయన జీవిత విశేషాలు తెలుసుకుందాం...**

1984లో కేవలం రెండు లోక్‌సభ సీట్లు ఉన్న పార్టీని.. తన కష్టంతో.. వ్యూహచాతుర్యంతో అనతి కాలంలోనే బలోపేతం చేసి.. 1996లో ఏకైక అతిపెద్ద పార్టీగా 1998,99ల్లో అధికార పార్టీగా ఎదిగేలా చేశారు. రామజన్మభూమికి సంపూర్ణ మద్దతు ప్రకటించి సోమ్‌నాథ్ నుంచి అయోధ్య వరకు రామ రథయాత్ర చేపట్టి.. రామాలయ నిర్మాణాన్ని బీజేపీ ప్రధాన ఎజెండాగా మార్చేశారు. బీజేపీని కాంగ్రెస్, వామపక్షాలు అంటరాని పార్టీగా చూసినా.. సమతా పార్టీ, జనతాదళ్ వంటి సోషలిస్టు పార్టీలు దానిని అక్కున చేర్చుకునేలా చేశారు. తన సారథ్యంలో బీజేపీ గెలిచినా.. ప్రధాని పదవికి అటల్ బిహారీ వాజపేయిని ప్రతిపాదించి.. తనకు పదవీలాలస లేదని.. పదవుల కంటే పార్టీయే మిన్నని చాటారు. హవాలా కుంభకోణం డైరీల్లో తన పేరు ఉండడంతో కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారు. కోర్టులో కేసు తేలేవరకు ప్రభుత్వానికి దూరంగా ఉన్నారు. పాకిస్థాన్‌లో తన జన్మస్థానమైన కరాచీ వెళ్లి.. ద్విజాతి సిద్ధాంతకర్త, ముస్లిం‌లీగ్ వ్యవస్థాపకుడు మహ్మదాలీ జిన్నాను లౌకికవాది అని పొగిడి సంఘ్ ఆగ్రహాన్ని చవిచూశారు. సంఘ్ 2014లో ఆయన్ను కాదని.. ఆయన శిష్యుడైన గుజరాత్ సీఎం నరేంద్ర మోదీని తెచ్చినా మౌనంగా ఉన్నారు. గత ఐదేళ్లుగా పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయనకు ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించింది.

**జీవిత విశేషాలు..**

- ఆద్వానీ 1927 నవంబరు 8న కరాచీలో పుట్టారు.
- 1942లో 14వ ఏట ఆరెస్సెస్‌లో చేరారు.
- 1947 సెప్టెంబరులో దేశ విభజన విద్వేషాలు ప్రజ్వరిల్లిన సమయంలో కట్టుబట్టలతో పాకిస్థాన్ నుంచి తప్పించుకుని రైలులో ఢిల్లీ చేరుకున్నారు.
- ఆరెస్సెస్ కార్యకర్తగా రాజస్థాన్‌లో పనిచేశారు. గాంధీజీ హత్యానంతరం ఆరెస్సెస్‌ను నిషేధించినప్పుడు అజ్ఞాత వాసం గడిపారు.
- సంఘ్ మార్గదర్శకత్వంలో ఏర్పాటైన భారతీయ జన సంఘ్‌లో చేరారు. అప్పటికే జనసంఘ్ తరఫున లోక్‌సభ సభ్యుడిగా ఉన్న అటల్ బిహారీ వాజపేయికి సహాయకుడిగా 1957లో ఢిల్లీ వచ్చారు.
- 1965లో కమలను వివాహం చేసుకున్నారు.
- 1972లో జనసంఘ్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
- 1970 –1976 వరకు అద్వానీ ఢిల్లీ నుండి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు.
- 1976 – 1982 వరకు గుజరాత్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు.
- ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో 1975 జూన్‌లో వాజపేయితో పాటు అరెస్టు అయ్యారు. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో జనతా పార్టీ గెలిచాక మొరార్జీ ప్రభుత్వంలో 1977 మార్చి నుంచి 1979 జూలై వరకు కేంద్ర సమాచార మంత్రిగా ఉన్నారు.
- జనవరి 1980 నుంచి ఏప్రిల్ 1980 వరకు రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా పని చేశారు.
- 1980లో బీజేపీ స్థాపనలో ముఖ్య పాత్ర పోషించారు. 1986లో వాజపేయి తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై 1991 వరకు కొనసాగారు.



**ఈ జీవితం దేశానికి అంకితం**

"ఈ జీవితం నాది కాదు.. దేశానిది (ఇదం నమమ)" అన్న సంస్కృత సూక్తే నాకు ప్రేరణ. 14వ ఏట ఆర్ఎస్ఎస్‌లో చేరా. నా ప్రియమైన దేశం కోసం ఏ బాధ్యత అప్పగించినా అంకితభావంతో సేవలందించా. దశాబ్దాల ఈ నిస్వార్థ సేవకు ప్రతిఫలం లభించింది. వ్యక్తిగతం గానే కాదు.. నా అశయాలు, సిద్ధాంతాలకు గౌరవం దక్కింది"

-ఎల్‌కే ఆద్వానీ

మన కాలంలో అత్యంత గౌరవనీయుడైన రాజనీతిజ్ఞుడు, దేశ అభివృద్ధికి చరిత్రాత్మకమైన పాత్ర పోషించిన నాయకుడు ఆద్వానీ. ఆయన జీవితంలో అట్టడుగు స్థాయి నుంచి దేశానికి సేవ చేయడం ప్రారంభించి ఉప ప్రధానిగా ఎదిగారు. ఆద్వానీ నుంచి నేర్చుకునేందుకు లెక్కలేనన్ని అవకాశాలు రావడం అదృష్టం

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

- రామాలయ నిర్మాణం డిమాండ్‌తో 1990 సెప్టెంబరు 25న సోమనాథ్ నుంచి అయోధ్యకు రామ రథయాత్రకు శ్రీకారం చుట్టారు.
- మతకల్లోలాలకు యాత్ర ఆజ్యం పోస్తోందంటూ నాటి సీఎం లాలూప్రసాద్ రథ యాత్రను అడ్డుకున్నారు. 1990 అక్టోబరు 24న బిహార్లోని సమస్తిపూర్‌లో ఆద్వానీ అరెస్టు అయ్యారు.
- 1991 లోక్‌సభ ఎన్నికల్లో 120 సీట్లలో బీజేపీ ఘనవిజయం సాధించారు.
- 1992 డిసెంబరు 6న అయోధ్యలో కరసేవ సందర్భంగా ఆద్వానీ, వాజపేయి, ఇతర బీజేపీ అగ్ర నేతల సమక్షంలోనే బాబ్రీమసీదు కూల్చివేత ఘటన.
- 1996 ఎన్నికల్లో తొలిసారి బీజేపీ 161 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరణ. ప్రధానిగా వాజపేయి ప్రమాణం. సాధారణ మెజారిటీ కూడగట్టుకోలేక పదవికి రాజీనామా.
- 1998 ఎన్నికల్లో 182కి పెరిగిన బీజేపీ ఎంపీ స్థానాలు. ఇతర పార్టీలతో ఎన్‌డీఏ ఏర్పాటుచేసి గద్దెనెక్కిన వాజపేయి. హోం మంత్రిగా ఆద్వానీ బాధ్యతలు చేపట్టారు.
- 1998–2004 వరకు కేంద్ర హోం మంత్రిగా.. 2002 నుంచి 2004 వరకు దేశ ఉపప్రధానిగా ఆద్వానీ పని చేశారు.
- 2009–14 నడుమ ప్రధాన ప్రతిపక్ష నేత.
- 2013లో బీజేపీ ఎన్నికల ప్రచార సారథిగా గుజరాత్ సీఎం మోదీని ప్రతిపాదించిన సంఘ్.
- 2014లో బీజేపీకి తొలిసారి లోక్‌సభలో సంపూర్ణ మెజారిటీ లభించింది. మోదీ ప్రధానిగా ఎన్నికయ్యారు. ఆద్వానీ లోక్‌సభకు ఎన్నికైనా.. ఎలాంటి పదవీ లభించలేదు. తరువాత ఆద్వానీ ప్రత్యక్ష రాజకీయాలనుంచీ పూర్తిగా వైదొలిగారు.
- తాజాగా భారతరత్న పురస్కారం పొందారు.


# ఆంధ్రప్రదేశ్ నూతన జిల్లాల వివరాలు

(10వ పేజీ తరువాయి..)

- కోటిపల్లి, ర్యాలి, మందపల్లి, అయినవిల్లి, ద్వారపూడి, అప్పనపల్లి, మురమళ్ళ, పలివెల, ప్రాంతాలు పర్యాటక ప్రాంతాలు.
- ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి ఆలయం (స్వామి వారి పాదాల వద్ద నిరంతరం నీరు స్రవిస్తూ ఉంటుంది.)
- ప్రముఖులు : బోయి భీమన్న
- కోనసీమలో అమలాపురం పెద్ద పట్టణం
- కోనసీమను ఆంధ్రప్రదేశ్ ఉద్యానవనంగా పిలుస్తారు.
- రామచంద్రపురం కోటను 1865లో నిర్మించారు.
- రావులపాలెంలోని అరటి మార్కెట్ ఆసియాలోనే పెద్దదిగా పేరుగాంచినది.

**9. తూర్పు గోదావరి**

- విస్తీర్ణం : 2,561 చ.కి.మీ.
- జిల్లా కేంద్రం : రాజమండ్రి
- మండలాలు : 19
- రెవిన్యూ డివిజన్లు : రాజమండ్రి, కొవ్వూరు
- అరటి పరిశోధన కేంద్రం – కొవ్వూరు
- కొబ్బరి పరిశోధనా కేంద్రం – రాజమండ్రి
- ఆంధ్రుల సాంస్కృతిక రాజధాని – రాజమండ్రి
- సెంట్రల్ టుబాకో రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిటిఆర్ఐ) ఇక్కడే కలదు.
- **ముఖ్యమైన ప్రాజెక్టులు :** తోట వెంకటాచలం పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్, ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు, వెంకటనగరం పంపింగ్ స్కీమ్, తొర్రిగెడ్డ పంపింగ్ పథకం.
- పర్యాటక కేంద్రాలు: బిక్కవోలు (రాతి దేవాలయాలకు ప్రసిద్ధి)
- పచ్చని అందాల నర్సరీలు – కడియపు లంకలో కలవు.
- ఆంధ్రప్రదేశ్‌లో తొలి సహజ వాయువు ఆధారిత విద్యుత్ కేంద్రాన్ని విజ్జేశ్వరంలో స్థాపించారు.
- రాష్ట్రంలో మొదటి పేపర్‌మిల్లు (ఏ.పి. పేపర్ మిల్) 1924లో రాజమండ్రిలో ప్రారంభమైనది.



- రాష్ట్రంలో మొదటి నూలుమిల్లు వేంద్రలో ప్రారంభించారు.
- సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ 1852లో బ్యారేజ్ నిర్మించారు.
- రాష్ట్రంలో అత్యంత పొడవైన రోడ్ కమ్ రైల్ బ్రిడ్జ్ గోదావరి నదిపై రాజమండ్రి నుండి కొవ్వూరు మధ్య కలదు. (4.1 కి.మీ.)

**10. పశ్చిమ గోదావరి**

- జిల్లా కేంద్రం : భీమవరం
- విస్తీర్ణం : 2,178 చ.కి.మీ.
- జనాభా : 17.80 లక్షలు
- మండలాలు : 19
- బొగ్గు ఉత్పత్తి లో ప్రథమ స్థానం
- ఆంధ్రప్రదేశ్ హరిత విప్లవాన్ని ప్రవేశపెట్టిన మొట్టమొదటి జిల్లా
- 100% ఇళ్ళకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించిన తొలిజిల్లా.
- మార్టేరులో వరి పరిశోధనా కేంద్రం.
- గేదెల పరిశోధన కేంద్రం వెంకట్రామన్న గూడెంలో కలదు.
- డెల్టా పేపర్ మిల్స్ వేంద్రలో కలదు.
- ఆంధ్ర చక్కెర కర్మాగారం తణుకు 1952లో స్థాపించారు.
- **పర్యాటక ప్రదేశాలు :**
- పాలకొల్లు : క్షీర లింగేశ్వరస్వామి ఆలయం
- పెనుగొండ : వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు
- భీమవరం : సోమేశ్వరాలయంలో శివలింగం. అమావాస్యనాడు నలుపు–గోధుమ రంగులోకి, పౌర్ణమినాడు తెలుపు రంగులోకి మారటం స్వామివారి మహిమ
- రాష్ట్రంలో తొలి ఫిషరీస్ విశ్వవిద్యాలయం నరసాపురంలోని వేముల దీవి గ్రామంలో నిర్మాణం చేపట్టారు.
- ప్రముఖులు : అడవి బాపిరాజు, దేవరకొండ బాల గంగాధర తిలక్, అల్లూరి సీతారామరాజు

**11. ఏలూరు**

- విస్తీర్ణం : 6,679 చ.కిమీ.
- జనాభా : 20.717 లక్షలు
- మండలాలు : 28
- కోట రామచంద్రపురం గ్రామం కోయ నృత్యానికి ప్రసిద్ధి. మంగళవారం నాడు ప్రదర్శిస్తారు.
- జీలకర్ర గూడెం ప్రముఖ బౌద్ధక్షేత్రం.
- ఏలూరు ఎర్ర తివాచీలకు ప్రసిద్ధి.
- నూజివీడు మామిడి తోటలకు, విత్తన పరిశ్రమలకు ప్రసిద్ధి.
- ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారి రాగిరేకు శాసనం లభించిన ప్రాంతం గండిగూడెం. (ఏలూరు జిల్లా)
- ప్రాజెక్టులు: 1.కరాటం కృష్ణమూర్తి యర్రకాల్వ రిజర్వాయర్
  2. తమ్మిలేరు రిజర్వాయర్
  3. విజయరాయ్ అనికాట్ ప్రాజెక్టు
  4. కొవ్వాడ రిజర్వాయర్
- ప్రాంతాలు : గుంటుపల్లి (బౌద్ధ గుహలు)
- శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం (గోకుల పారిజాత గిరి దేవాలయం)
- ద్వారకా తిరుమల (దీన్ని చిన్న తిరుపతి, రెండో తిరుపతి అని పిలుస్తారు)
- పట్టిసీమ : పురాతన పంచశివ క్షేత్రాల్లో ఒకటి.
- కొల్లేరు సరస్సు మంచినీటి సరస్సు. 260 చ.కి.మీ. సైబీరియన్ క్రేన్‌కు ప్రసిద్ధి.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జనవరి 29 - ఫిబ్రవరి 4**

- భారత్ నుంచి అత్యధిక గ్రాంట్లు, రుణాలు పొందిన దేశంగా భూటాన్ నిలిచింది.
- చందమామ అంతర్భాగంలో శీతలీకరణ ప్రక్రియ ఫలితంగా కుంచించుకుపోతున్నట్లు తేలింది. ఈ క్రమంలో ఏర్పడే సంకోచాలతో చంద్రుడి ఉపరి తలంపైనా ముడతలు పడుతున్నాయి. సాంకేతిక పరిభాషలో 'పీడన భ్రంశం'గా పిలిచే ఈ ముడతలు ప్రాథమికంగా చంద్రుడి భౌగోళిక స్వరూపాన్నే మార్చేస్తున్నాయి. గత కొన్ని లక్షల సంవత్సరాల కాలంలో చందమామ దాదాపు 150 అడుగుల మేర చిక్కిపోయాడని తాజా అధ్యయనంలో వెల్లడైంది.
- ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ మైనపు బొమ్మను న్యూయార్క్‌లోని మేడమ్ టుస్సాడ్స్‌లో ఆవిష్కరించారు.
- రష్యా దాడులతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌కు ఐరోపా సమాఖ్య భారీ సాయం ప్రకటించింది. నాలుగేళ్లలో రూ.4 లక్షల కోట్లు అందజేయాలని సమాఖ్యలోని 27 దేశాల అధినేతలు నిర్ణయించారు.
- స్టార్టప్ కంపెనీ న్యూరాలింక్ మనిషి మెదడులో విజయవంతంగా చిప్‌ను ఇన్‌స్టాల్ చేసింది. మనిషి శక్తి సామర్థ్యాలను బలోపేతం చేయడంతో పాటు పార్కిన్‌సన్ వంటి వ్యాధులను నివారించేం దుకు మాన వుడి మెదడులో చిప్ అమర్చినట్లు టెస్లా సీఈవో ఎలాన్‌మస్క్ తెలిపారు.
- పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తోషఖానా అవినీతి కేసులో ఇమ్రాన్ ఖాన్, ఆయన సతీమణి బుష్రా బీబీకి కోర్టు 14 ఏళ్ల జైలుశిక్షను విధించింది.
- ఈ ఏడాది జరుగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం చేసుకోబోమని ఆ దేశ అధ్యక్షుడు బైడెన్‌కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హామీ ఇచ్చారు.
- వ్లాదిమిర్ పుతిన్ అయిదోసారి దేశాధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్నారు.
- అమెరికాలోని న్యూయార్క్ నగరంలో జాతిపిత మహాత్మా గాంధీ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు.
- అమెరికా అధ్యక్షుడు బైడెన్ బలహీనత, సొంత విదేశాంగ విధానం లేకపోవటం వల్లే ప్రపంచం.. మూడో ప్రపంచ యుద్ధం అంచునకు చేరిందని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.
- మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజును అభిశంసించే తీర్మానాన్ని ప్రధాన ప్రతిపక్షం రూపొందించింది.
- అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) చంద్రుడిపై వ్యోమగాములను పంపేందుకు ఆర్టెమిస్ -3 మిషన్‌ను 2026లో ప్రయోగిస్తామని ప్రకటించింది.
- ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో లగ్జరీ వస్తువుల కంపెనీ ఎల్‌వీఎంహెచ్ ఛైర్మన్, సీఈవో బెర్నార్డ్ ఆర్నాల్ట్ (74) మరోసారి మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. ఇప్పటివరకు ఆ స్థానంలో ఉన్న స్పేస్ ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్‌ను వెనక్కి నెట్టి ఆ స్థానాన్ని బెర్నార్డ్ దక్కించుకున్నట్టు ఫోర్బ్స్ వెల్లడించింది.
- పాకిస్తాన్ పర్యటనకు వెళ్లిన భారత డేవిస్ కప్ జట్టు 3-0 తేడాతో పాకిస్తాన్‌ను చిత్తు చేసి చరిత్ర సృష్టించింది.
- ఇరాన్ సహకారంతో సముద్రంలో వాణిజ్య నౌకలపై పదేపదే దాడులకు తెగబడుతున్న హౌతీ తిరుగుబాటు దారులను అణచేందుకు అమెరికా, బ్రిటన్ యెమెన్‌లో హౌతీ రెబల్స్‌కు చెందిన 36 స్థావరాలు లక్ష్యంగా దాడులు చేశాయి.
- 115 దేశాలకు చెందిన క్యాన్సర్ రిపోర్టును డబ్ల్యూహెచ్‌వో రిలీజ్ చేసింది. కేవలం 39 శాతం దేశాలు మాత్రమే క్యాన్సర్ చికిత్స గురించి అవగాహన కల్పిస్తున్నట్లు ఆ రిపోర్టులో వెల్లడించారు. 2022లో ప్రపంచవ్యాప్తంగా రెండు కోట్ల మందిలో కొత్తగా క్యాన్సర్‌ను గుర్తించారు. 97 లక్షల మంది ఆ వ్యాధి వల్ల మరణించారు.
- జోర్డాన్‌లో అమెరికా సైనిక క్యాంప్‌పై ఇరాన్ సేనలు జరిపిన డ్రోన్ దాడికి సంబంధించి అగ్రరాజ్యం హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందిస్తూ తాము ఎవరి జోలికి వెళ్లబోమని తమ జోలికి వస్తే ప్రతికార చర్యలు తప్పవని హెచ్చరించారు.









- ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ భారత పర్యటనతో చైనా అప్రమత్తమైంది. భారత్ - ఫ్రాన్స్ మధ్య సంబంధాలు బలపడుతున్న తరుణంలో మాక్రాన్‌ను తన వైపు తిప్పుకునేందుకు చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ ప్రణాళికలు రూపొందిస్తున్నారు
- గత కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న నమీబియా అధ్యక్షుడు హేజ్ గింగోబ్ (82) విండ్‌హూక్‌లోని లేడీ పోహంబా ఆస్పత్రిలో కన్నుమూశారు.
- టీమిండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బౌలర్‌గా నెంబర్‌వన్ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.
- ప్రపంచవ్యాప్తంగా నమోదు అవుతున్న మరణాల్లో 24% పర్యావరణ మార్పుల కారణంగానే జరుగుతున్నాయి అని డబ్ల్యూహెచ్‌వో పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా చనిపోతున్న ప్రతి నలుగురు లో ఒకరు కాలుష్యం కారణంగానే అని తాజా సర్వే రిపోర్ట్ పేర్కొంది.

## జాతీయం

**జనవరి 29 - ఫిబ్రవరి 4**

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మధ్యంతర బడ్జెట్‌ను ప్రతిపాదించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెలల కోసం మాత్రమే తాత్కాలిక బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నామని, జూలైలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడతామని చెప్పారు.
- పంజాబ్ గవర్నర్, ఛండీగఢ్ అడ్మినిస్ట్రేటర్ బన్వరిలాల్ పురోహిత్ రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలు, రీత్యా పంజాబ్ గవర్నర్ పదవికి, ఛండీగఢ్ అడ్మినిస్ట్రేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.
- ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోను ఉద్దేశించి మాట్లాడుతూ భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.. గత పదేండ్లలో దేశంలో దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా పురోగమిస్తుందని అన్నారు. 2014కు ముందు భారత్‌లో 12 కోట్ల కార్లు విక్రయిస్తే, 2014 నుంచి 21 కోట్లకు పైగా కార్లు అమ్ముడయ్యాయని వివరించారు.
- మనీ లాండరింగ్ కేసులో జార్కండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేయడంతో ఆయన రాజీనామా చేశారు. జేఎంఎం ఉపాధ్యక్షుడు చంపాయ్ సోరెన్ జార్కండ్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగా, పది రోజుల్లోగా అసెంబ్లీ బలం నిరూపించుకోవాలని ఆయనను గవర్నర్ ఆదేశించారు.
- భారత్‌లో 2022లో కొత్తగా 14.1 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి. ఆ ఏడాది సుమారు 9.1 లక్షల మంది ఆ వ్యాధి వల్ల మరణించారు. ఎక్కువ శాతం భారతీయుల్లో రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. పెదవు, నోరు, ఊపిరితిత్తులు క్యాన్సర్ కేసులు ఎక్కువ శాతం పురుషుల్లో ఉన్నాయి. నోటిక్యాన్సర్స్ 15.6 శాతం, శ్వాసకోశ క్యాన్సర్ 8.5 శాతం కేసులు ఉన్నాయి. ఇక మహిళల్లో రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ కేసులు ఎక్కువగా ఉన్నాయి.




- ఉత్తర ప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో ఉన్న హిందూ దేవతా విగ్రహాలకు పూజలు 31 ఏళ్ల తర్వాత పునఃప్రారంభమయ్యాయి.
- వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టాన్ని తమిళ నాడులో ఎట్టిపరిస్థితుల్లో అమలు చేయబోమని ఆ రాష్ట్ర సీఎం స్టాలిన్ చెప్పారు.
- మెడికల్ కాలేజీల్లో పనిచేసే అధ్యాపకులు కాలేజీ జరిగే సమయంలో ప్రైవేటు క్లినిక్‌లు, దవాఖానల్లో ఉండటంపై నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) నిషేధం విధించింది.
- గ్లోబల్ కరప్షన్ ఇండెక్స్‌లో భారత్ 93వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 85వ ర్యాంకులో నిలిచింది.
- దేశంలో మొత్తం 718 మంచు చిరుతలు ఉన్నట్లు 'వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా' తొలిసారి నిర్వహించిన శాస్త్రీయ గణనలో తేలిందని కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ తెలిపింది.
- దేశంలోని 41 శాతం మంది జనాభా వంటకు ఇంధనంగా ఇప్పటికీ కట్టెలు, ఆవు పేడ వంటి ఇతర బయోమాస్ పదార్థాలను వినియోగిస్తున్నారని తాజా అధ్యయనం పేర్కొన్నది.
- 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో ప్రధాని మోదీ పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముచ్చటించారు. విద్యార్థులు ఇతరులతో కాకుండా తమతో తామే పోటీపడాలని సూచించారు. పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టు కార్డును తల్లిదండ్రులు వారి విజిటింగ్ కార్డుగా భావించడం, ఎవరినైనా కలిసినప్పుడు గొప్పలు చెప్పుకోవడం సరికాదని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడిని ఎదుర్కొనేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిలో మనోధైర్యాన్ని నింపడం చాలా అవసరమన్నారు.
- న్యాయ వ్యవస్థలో టెక్నాలజీ వాడకంతో మొత్తం వ్యవస్థ సరళతరం అవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.
- రంజీ ట్రోఫీలో భాగంగా సర్వీసెస్.. హర్యానాను ఒక్క పరుగు తేడాతో ఓడించి అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది.
- అసోంలో మొత్తం రూ.11,600 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు.
- ప్రజలకు భారీగా సబ్సిడీ ఇస్తూ సోలార్ సిస్టమ్‌ను అందజేసేందుకు ప్రధాన మంత్రి సూర్యోదయ్ యోజన పథకాన్ని తీసుకువచ్చారు.
- దక్షిణ భారతదేశాన్ని ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయాలంటూ కాంగ్రెస్ ఎంపీ డీకే సురేశ్ చేసిన వ్యాఖ్యలు పార్లమెంటును కుదిపేశాయి
- తమిళనాట ప్రముఖ యువ హీరో విజయ్.. తమిళగ వెట్రి కళగం (తమిళనాడు విజయం పార్టీ) పేరుతో పార్టీ ప్రారంభిస్తున్నానని తెలిపారు.

## రాష్ట్రీయం

- రాష్ట్రంలో ప్రతి ఒక్క పద్మశ్రీ అవార్డు గ్రహీతకు ప్రభుత్వం తరపున రూ.25 లక్షల నగదు బహుమతి అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రతినెల వారి ఖర్చుల కోసం రూ.25 వేల పింఛన్ కూడా ఇస్తామని అన్నారు.
- వాహనాల నంబరు పేట్లకు సంబంధించి తెలంగాణ స్టేట్ (టీఎస్)గా ఉన్న పేరును తెలంగాణ (టీజీ)గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభమై 50 ఏళ్లు గడిచాయి. గోదావరి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12727 / 12728 ) ఉమ్మడి రాష్ట్రంలో విశాఖపట్నం, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రాకపోకలు సాగిస్తు వస్తుంది .




- శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణకు కృష్ణా యాజమాన్య బోర్డు కేబీఆర్ఎంబీకి అప్పగిస్తూ ఏపీ, తెలంగాణ అంగీకరించాయి.
- ఇండో-పసిఫిక్ రీజియన్‌లో భారతదేశం తిరుగులేని శక్తిగా నిలవడానికి సర్వే నౌక 'ఐఎన్ఎస్ సంధాయక్' ఉపయోగపడుతుందని రక్షణ శాఖామంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కోల్‌కతాలో తయారుచేసిన ఈ నౌకను విశాఖపట్నం నేవల్ డాక్ యార్డులో 'సంధాయక్' అంటే ప్రత్యేక పరిశోధక శక్తి అని అర్థం. పోర్టులు, హార్బర్లు, తీరప్రాంతాలు, లోతైన సముద్రాల గుండా నౌకలు ప్రయాణించడానికి అనువైన, సురక్షితమైన మార్గాలను సూచించడం దీని విధి. సముద్రం కిందన ఉండే కొత్త అంశాలను హైడ్రోగ్రాఫిక్ సర్వే ద్వారా వెలుగులోకి తీసుకువస్తుంది. నౌకలు ప్రయాణించే మార్గంలో ఎక్కడైనా అడ్డంకులు ఉన్నట్టయితే అప్రమత్తం చేస్తుంది. శనివారం ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు
- శ్రీశైలం క్షేత్రంలో ఘంటా మఠం జీర్ణోద్ధరణ పనులు సందర్భంగా విజయనగరం రాజుల కాలం నాటి తామ్ర శాసనాలు శనివారం లభ్యమయ్యాయి. ఈ శాసనాలు విజయనగర రాజు సంగమ వంశానికి చెందిన మూడో విరూపాక్షుడి కాలానికి చెందిన శక సంవత్సరం 1395లో విజయ సంవత్సరం చైత్ర మాసం శుక్ల పక్షం 13వ తిథిన అంటే ప్రస్తుతం అనుసరిస్తున్న కేలండర్ ప్రకారం 1473వ సంవత్సరం మార్చి 12 శుక్రవారం నాడు రాయించినట్లు తెలుస్తోంది. ఈ శాసనాలు సంస్కృత, కన్నడ, నాగరి లిపిలో ఉన్నాయి.
- ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన కాణిపాక వరసిద్ధుడి చరిత్ర గ్రంథం తొలి ముద్రణకు ఆలయంలో అధికారులు పూజలు నిర్వహించారు.
- మఠాధిపతులు, పీఠాధిపతుల సలహాలు, సూచనలతో సనాతన హిందూ ధర్మప్రచారాన్ని మరింత గొప్పగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ధార్మిక సదస్సు నిర్వహిస్తున్నట్టు టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. తిరుమల ఆస్థాన మండపంలో వేంకటేశ్వర ధార్మికసదస్సు ప్రారంభమైంది.
- ఇంగ్లండ్‌తో విశాఖపట్నంలో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ డబుల్ సెంచరీ చేశాడు. చిన్నవయసు లోనే డబుల్ సెంచరీ (22 ఏండ్లకే) బాదిన మూడో భారతక్రికెటర్‌గా యశస్వీ రికార్డు సృష్టించాడు.

